

గత పాలనలో ఫ్యాక్షన్ రాజకీయాలు, దమనకాండలు నడిపిన జగన్మోహన్ రెడ్డి, ఇప్పుడు ప్రజాస్వామ్యంపై ఉపన్యాసాలు ఇవ్వడం విడ్డూరంగా ఉంది. జంగిల్ రాజ్ అన్న మాటలు హాస్యాస్పదం. ప్రజలు ఆయన పాలనలోనే అరాచకాన్ని అనుభవించారు.

**ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ**

శుక్రవారం 27.02.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్


తెలుగు దినపత్రిక

సంపుటి - 33 | సంచిక - 311 | www.journalistfile.com | పేజీలు 8 | వెల : రూ.5.00


- రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులపై త్వరలో బ్లూప్రింట్
- మే 15 కే నారుమళ్లకు నీళ్లిచ్చేలా ప్రణాళిక
- నీటి భద్రతపై దీర్ఘకాలిక విజన్ కూటమి ప్రభుత్వానిది
- వెలిగొండకు నీళ్లు రాకుండానే రిబ్బన్ కట్ చేసి గత పాలకుల క్రెడిట్ చోరీ
- సాగునీటి రంగంపై చర్చ సందర్భంగా శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

## ప్రతీ ఎకరాకు నీటితో

# తెలుగు తల్లికి జల హారతి



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో ప్రతీ ఎకరాకూ నీరందించి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వటమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టులను పూర్తి చేసే అంశంపై త్వరలోనే బ్లూ ప్రింట్ తయారు చేస్తామని శాసనసభలో వెల్లడించారు. సాగునీటి రంగానికి బడ్జెట్ కేటాయింపులపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగించారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ లో భాగంగా పదిసూత్రాలను రూపొందించుకుని నీటి భద్రతపై కూటమి ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించిందని ఆయన అన్నారు. పరిశ్రమలు, పెట్టుబడులు రావాలన్నా నీటి భద్రత అత్యంత కీలకమని ఆయన వ్యాఖ్యానించారు. వచ్చే ఏడాది గోదావరి, మరుసటి ఏడాదిలో కృష్ణా పుష్కరాలను కూడా ఘనంగా నిర్వహించే బాధ్యత కూటమి ప్రభుత్వానికి వచ్చిందని అన్నారు. ప్రకృతిని, నదులు, నీటి వనరులను ఆరాధించే సంస్కృతి ఉన్న నేపథ్యంలో గోదావరి నదికి అఖండ హారతిని, కృష్ణా నదికి పవిత్ర హారతి ఇచ్చి జలాలను అత్యంత విలువైన వనరులుగా భావించి బాధ్యతగా వ్యవహరిస్తున్నామని సీఎం అన్నారు. ప్రతీ ఏటా గోదావరి నది నుంచి సగటున 3 వేల టీఎంసీల వరద నీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయని అన్నారు. అందుకే రాష్ట్రంలోని వంశధార నుంచి పెన్నా వరకూ రాష్ట్రంలోని నదులను అనుసంధానిస్తే నీటి సమస్యలు పరిష్కారం అవుతాయని ముఖ్యమంత్రి తెలిపారు. దేశంలోనూ గంగా- కావేరి నదుల అనుసంధానం జరగాలన్నది తన బలమైన ఆకాంక్ష అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. గతంలో వాజ్ పేయి ప్రభుత్వంలో గంగా- కావేరీ నదుల అనుసంధాన సాధ్యాసాధ్యాలపై చర్చలు జరిగాయన్నారు. అందుకే రాష్ట్రంలో నదులు అనుసంధానం చేసి తెలుగు తల్లికి జలహారతి ఇచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**ప్రాజెక్టులన్నీ మా హయాంలో కట్టినవే :** 2014-19 మధ్య సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్ల వ్యయం చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. గడచిన 20 నెలల్లో రూ.20 వేల కోట్లను ఈ రంగానికి వెచ్చించినట్టు తెలిపారు. 738 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాలువను విస్తరించి కుప్పంలో పరమసముద్రం చెరువు వరకూ నీటిని తీసుకెళ్లామని అన్నారు. మడకశిర వరకూ నీటిని తీసుకెళ్లి ఆ ప్రాంత వాసుల దాహార్తిని తీర్చామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టుల న్నీ టీడీపీ, కూటమి హయాంలో నిర్మించినవేనని సీఎం స్పష్టం చేశారు. ధవళేశ్వరం బ్యారేజీ కట్టిన కాటన్ దొరను ఇప్పటికీ గుర్తుంచుకుంటున్నామని అన్నారు. ఆనాడు రాయలసీమకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా లాంటి ప్రాజెక్టులు చేపట్టింది ఎన్టీఆర్ అని సీఎం స్పష్టం చేశారు. పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాకు నీరిచ్చి, శ్రీశైలంలో 100 టీఎంసీలను రాయలసీమకు తరలించామని.. అందుకే ఆ ప్రాంతం రతనాల సీమగా మారిందన్నారు. వెలిగొండ పూర్తి చేసి మార్కాపురం, ప్రకాశం జిల్లా సహా వివిధ ప్రాంతాలకు న్యాయం చేస్తామని సీఎం స్పష్టం చేశారు. 30 ఏళ్లకు ముందు ఆ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామని.. ఇప్పుడు ఈ ఏడాది జూలైలోనే మొదటి దశ పూర్తి చేసి నీళ్లు ఇస్తామని అన్నారు. ప్రాజెక్టును పూర్తి చేయాలంటే ఇంకా రూ.2500 కోట్ల మేర వ్యయం చేయాల్సి ఉందని .. బుధవారమే రూ.456 కోట్ల వ్యయంతో ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేసినట్టు వివరించారు. వెలిగొండకు నీళ్లు రాకుండానే రిబ్బన్ కట్ చేసి క్రెడిట్ చోరీ చేసే ప్రయత్నం గత పాలకులు చేశారని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. కుప్పంలోనూ ట్యాంకర్లు తీసుకువచ్చి కాలువలో నీళ్లు పోశారని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపైనా గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని సీఎం ఆక్షేపించారు. రూ.2 వేల కోట్లతో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులన్నీ దశలవారీగా పూర్తి చేస్తామని వివరించారు. రా(ష్టానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసి.. డయాఫ్రాం వాల్ ను గోదాట్లో కలిపేశారని సీఎం వ్యాఖ్యానించారు. మళ్లీ ఆ ప్రాజెక్టును పరుగులు పెట్టించి పుష్కరాలకంటే ముందే పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. అలాగే చింతలపూడి ఎత్తిపోతలను పూర్తి చేసి ఏలూరు, కృష్ణా జిల్లాల్లోని ఎగువ భూములకు నీరందేలా చర్యలు చేపడతామన్నారు.

**ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీరు :** రాష్ట్రంలోని అన్ని చిన్నా పెద్ద రిజర్వాయర్లలో 1312 టీఎంసీల మేర నిల్వ చేసుకునే అవకాశం ఉందని ప్రస్తుతం 793 టీఎంసీల మేర నీటితో రిజర్వాయర్లు కళకళ లాడుతున్నాయని సీఎం అన్నారు.

మిగతా 2లో...

## శాసనమండలిలో రగడ



- శాసనమండలిలో సోము వీర్రాజుపైకి దూసుకెళ్లిన వైసీపీ సభ్యులు
- రాయలసీమ ఎత్తిపోతల పథకంపై చర్చ సందర్భంగా సభలో గందరగోళం
- చర్చ అనంతరం మరో ప్రశ్నపై మాట్లాడేందుకు సిద్ధమైన సోము వీర్రాజు
- వీర్రాజుపై దాడికి యత్నించిన వైసీపీ సభ్యులు

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ శాసనమండలి గురువారంం రణరంగాన్ని తలపించింది. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య చెలరేగిన వివాదం చివరకు తోపులాట వరకు వెళ్లడంతో సభలో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ముగిసిన తర్వాత, ఈ అంశంపై మరింత చర్చ జరపాలని వైసీపీ సభ్యులు పట్టుబట్టడంతో గందరగోళం మొదలైంది. అయితే, మంత్రి వివరణ పూర్తయిందని మిగతా 2లో...

## నరనరాన 'నేషన్ ఫస్ట్' భావజాలం...

# అదే బీజేపీ ప్రత్యేకత

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** అధికారమే పరమావధి కాకుండా సేవే లక్ష్యంగా రాజకీయాలు కొనసాగించే కార్యకర్తలు కేవలం భారతీయ జనతా పార్టీలోనే కనిపిస్తారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. "నేషన్ ఫస్ట్" అనే సిద్ధాంతాన్ని నరనరాన నాటుకుని దేశభక్తిని ఆచరణలో చూపించే కార్యకర్తలను తీర్చిదిద్దడం బీజేపీ ప్రత్యేకత అని ఆయన అన్నారు. మిగతా 2లో...

## తిరుపతి లడ్డుపై లఘు చర్చకు సిద్ధం:ఆర్థికమంత్రి



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్ర శాసన మండలిలో మార్చి 4వతేది బుధవారం తిరుపతి లడ్డు అంశంపై లఘు చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ఆర్థిక మరియు శాసన సభా వ్యవహారాల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్ వెల్లడించారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఏసి సమావేశంలో నిర్ణయం తీసుకున్న ప్రకారం శాసన మండలిలో తిరుపతి లడ్డుపై మిగతా 2లో...

## త్వరలోనే విద్యుత్ శాఖలో

# నియామకాలు



- ఆర్టీఎస్ఎస్ పనులతో నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా
- సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ లకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ



- తుపానులను తట్టుకునేలా విశాఖలో అండర్ గ్రౌండ్ కేబులింగ్ వ్యవస్థ
- ఎమ్మెల్సీలు ఆలపాటి, కావలి గ్రీష్మ, బీటీ నాయుడు ప్రశ్నకు మంత్రి గొట్టిపాటి సమాధానం

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** విద్యుత్ శాఖలో సిబ్బంది కొరతను భర్తీ చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుమతితో త్వరలోనే నియామక ప్రక్రియ చేపడతామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. గురువారం శాసనమండలిలో సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, కావలి గ్రీష్మ, బీటీ నాయుడు అడిగిన ప్రశ్నలకు మంత్రి గొట్టిపాటి సమాధానం చెప్పారు. క్షేత్ర స్థాయిలో నాణ్యమైన విద్యుత్ సరఫరాకు సిబ్బంది అవసరం ఉందని మంత్రి తెలిపారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా, రీస్టోరేషన్ పనుల కోసం అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ వంటి వివిధ పద్ధతుల ద్వారా నియామకమైన 18,000 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. రెగ్యులర్ మెయింటినెన్స్, విద్యుత్ అంతరాయాలు తగ్గించడంతో పాటు ఓల్టేజ్ స్టెబిలిటీని పెంచడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. వినియోగదారులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించే లక్ష్యంతో విద్యుత్ శాఖ ముందుకు వెళ్తుందని మంత్రి స్పష్టం చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులో ఉన్న 5,580 మంది సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ లకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. విశాఖపట్నంలోని సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ద్వారా సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ లకు శిక్షణ ఇచ్చి వారి సేవలను వినియోగించేకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లు విద్యుత్ శాఖకు మిగతా 2లో...

## చేనేత అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



- రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. నేతన్నలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు చేనేత ఉత్పత్తుల విక్రయాలు పెంచేలా ఎగ్జిబిషన్లు, స్టాళ్లు ఏర్పాటు చేస్తోందన్నారు.ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత స్టాళ్లను మంత్రి కొలుసు పార్థసారథి గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన వివిధ జిల్లాల నుంచి వచ్చిన చేనేత ఉత్పత్తులను, వాటి నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల స్పందనతో అమ్మకాల గురించి మిగతా 2లో...

## రాయలసీమ ఎత్తిపోతల పథకం

# ఆగిపోవడానికి జగనే కారణం



- సీమ ఎత్తిపోతల దుష్ప్రచారంపై శివమెత్తిన మంత్రి నిమ్మల.
- ఆధారాలు, తేదీలతో సమగ్ర వివరణ.
- ఎదురు ప్రశ్నలతో వైసిపి సభ్యులకు ధీటైన కౌంటర్.
- శాసన మండలిలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాయలసీమ ఎత్తిపోతల పథకం మధ్యలో ఆగిపోవడానికి ముమ్మాటికీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డే కారణమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. ఈ ఎత్తిపోతల పథకం వెనుకున్న ఆంతర్యాన్ని ఎండగట్టారు. తేదీలు, జీవో నెంబర్లు, ఎన్జీటీ ఉత్తర్వులు సహా చూపించి నిజాలు నిగ్గుతేల్చారు. గురువారం శాసనమండలిలో వైకాపా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి రామానాయుడు సుదీర్ఘ సమాధానం ఇచ్చారు. సీమ ఎత్తిపోతల పథకాన్ని నాటి సీఎం జగన్ మోహన్ రెడ్డి సీమ ప్రజల కోసం కాకుండా స్వీయ ప్రయోజనాల కోసం రూపకల్పన చేసి, అవసరమైన అనుమతులు లేకుండా వడివడిగా ప్రారంభించారన్నారు.

రాయలసీమ లిఫ్ట్ పేరుచెప్పి గుంతలు, మట్టి వంటి పనులు చేసి, 5ఏళ్ళలో ఒక్క చుక్క నీరు కూడా తీసుకురాలేదు. గాలేరు-నగరికి హంద్రీనీవా లింక్ మిగతా 2లో...



## మహా కుంభమేళా తరహాలో 2027 గోదావరి పుష్కరాలు

- 10 కోట్లకు పైగా భక్తుల రాక అంచనా

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** 2027 గోదావరి పుష్కరాలను మహా కుంభమేళా తరహాలో అత్యంత వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సచివాలయంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన మంత్రి వర్గ ఉపసంఘం సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. పుష్కరాలకు 10 కోట్లకు పైగా భక్తులు హాజరవుతారని అంచనా వేశారు.

2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు ఆరు జిల్లాల్లో పుష్కరాలను ఘనంగా నిర్వహించనున్నారు. మొత్తం 4516 మీటర్ల మేర 373 స్నాన ఘాట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మిగతా 2లో...

## ఏపీ పర్యాటక రంగానికి ఏపీటీడీసీ వెన్నెముక

- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్
- భవాని ద్వీపంలో ఘనంగా ఏపీటీడీసీ గోల్డెన్ జూబ్లీ వేడుకలు



**విజయవాడ(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ గత ఐదు దశాబ్దాలుగా రాష్ట్ర పర్యాటక రంగాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించిందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) ఏర్పాటై 50 ఏళ్లు పూర్తైన సందర్భంగా బుధవారం విజయవాడలోని భవానీద్వీపంలో నిర్వహించిన స్వర్ణోత్సవ సంబరాల్లో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మిగతా 3లో...

## అసైన్డ్ భూముల చట్టం సవరణకు

# శాసనసభ ఆమోదం



- క్లీన్ ఎనర్జీ కంపెనీలకు లీజు ద్వారా అసైన్డ్ భూముల కేటాయింపు
- ఏడాదికి రూ. 31 వేల లీజు
- ప్రతి రెండేళ్లకు 5 శాతం పెంపు
- చట్ట సవరణ ద్వారా 7.5 లక్షల మంది యువతకు ఉపాధి
- అసైనీలకు నికరమైన, అదనపు ఆదాయం

3లో

# శాసనమండలిలో రగడ

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేసిన మండలి ఛైర్మన్ మోషేనురాజు... తదుపరి ప్రశ్నకు అవకాశం కల్పించారు. ఈ తరుణంలో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడేందుకు ప్రయత్నించగా... వైసీపీ సభ్యులు అడ్డుకున్నారు.

తమ నిరసన కొనసాగుతుండగానే సోము వీర్రాజుకు మైక్ ఎలా ఇస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన వైసీపీ ఎమ్మెల్సీ ఇజ్రాయెల్ తదితరులు ఒక్కసారిగా వీర్రాజు సీటు వైపు దూసుకెళ్లారు. కేవలం వాగ్వాదానికే పరిమితం కాకుండా, ఆయనపై దాడికి యత్నించడంతో సభలో కలకలం రేగింది. పరిస్థితి విషమిస్తుండటంతో అప్రమత్తమైన మంత్రులు అనిత, గొట్టిపాటి రవికుమార్ వెంటనే సోము వీర్రాజుకు అండగా నిలబడి, వైసీపీ సభ్యులను అడ్డుకున్నారు. ఇరుపల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం జరగడం, సభ్యులు ఒకరిపై ఒకరు దూసుకురావడంతో సభ నియంత్రణ తప్పింది. ఈ క్రమంలో పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో ఛైర్మన్ మోషేనురాజు సభను రేపటికి వాయిదా వేశారు.

# చేనేత అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఆరా తీశారు. నేతన్నల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయబోతున్నామన్నారు. చేనేత సహకార సంఘాలకు విడతలవారీగా బకాయిలు సైతం విడుదల చేశామన్నారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్రంలో నేతన్నలకు ఏడాది పాటు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నారని మంత్ర కొలుసు పార్థసారథి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చేనేత వస్త్రలను కొనుగోలు చేశారు.

## తిరుపతి లడ్డుపై లఘు చర్చకు సిద్ధం:ఆర్థికమంత్రి

(మొదటి పేజీ తరువాయి)

చర్చించుందకు ప్రభుత్వం సిద్దంగా ఉందని స్పష్టం చేశారు.శుక్రవారం వ్యవసాయ శాఖపై చర్చించడం జరుగుతుందని తెలిపారు.శాసన మండలిలో తిరుపతి లడ్డు అంశంపై రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి స్టేట్మెంట్ ఇచ్చే ప్రయత్నం చేస్తే చదవడానికి వీలు లేదు ముందుగా వైసిపి సభ్యులు మాట్లాడాలని అడ్డుతగలడం సరికాదని పేర్కొన్నారు.సాధారణంగా బిజినెస్ అడ్వైజరీ కమిటీలో చర్చకు నిర్ణయం తీసుకున్న తర్వాత సంబంధిత మంత్రి సభలో స్టేట్మెంట్ చదవడం జరుగుతుందని అయితే సభ్యులు ముందుగా మాట్లాడాలని డిమాండ్ సాంప్రదాయం కాదని ఖండించారు.కేవలం వైసిపి సభ్యులు సభకు రావాలి,అల్లరి చేయాలి,బట్ట కాల్చి మొఖాన వేయాలని ధోరణితో సభకు వచ్చి వాక్ అవుట్ చేసి పోతున్నారన్నారు.వైసిపి వాక్ అవుట్ అవుట్ పార్టీగా మారిపోయిందని మంత్రి పయ్యావుల ఎద్దేవా చేశారు.

ఎందుకంటే వాస్తవాలు కళ్ళ ముందు కొస్తే వైసిపి సభ్యులు తట్టుకోలేరు కనుక ఆవిధంగా అడ్డుపడుతున్నారని మంత్రి కేశవ్ పేర్కొన్నారు.వాళ్ళకి చర్చ మీద అసలు ఇంట్రెస్ట్ లేదు అనడానికి గురువారం జరిగిన సంఘటన నిదర్శనమని చెప్పారు.వాస్తవంగా చెప్పాలంటే చర్చ కావాలని సభకు నోటీస్ కూడా ఇవ్వలేదు అయినా ప్రభుత్వం ముందుకు వచ్చి దాని మీద చర్చకు పెట్టిందని తెలిపారు.వారు కోరిన ప్రకారం శాంతిభద్రతలు,ఇరిగేషన్ పై చర్చ కావాలన్నారు చర్చ పెట్టామని చెప్పారు.శాసన సభలో మాకు ప్రతిపక్షం లేదు అయినా బిఏసిలో ఉన్న పార్టీలన్నీ ఏ అంశాలు చర్చకు రావాలి కోరినప్పుడు తెలుగుదేశం పార్టీ తరఫున ఇతర పార్టీల తరపున కూడా ఈ లడ్డు అంశం మీద వాస్తవాలని ప్రజలకు చెప్పాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుడు దూలిపాల నరేంద్ర కుమార్ శాసన సభ నిబంధనలు ప్రకారము షార్ట్ డిస్కషన్ కి స్వల్పకాలిక చర్చకు అనుమతి ఇవ్వండని అసెంబ్లీ సెక్రటరీ జనరల్ కు లేఖ ఇచ్చారని తెలిపారు.నిబంధనలు సాంప్రదాయాల ప్రకారం తిరుపతి లడ్డుపై చర్చకు వైఎస్ఆర్సిపి కనీసం నోటీస్ కూడా ఇవ్వలేదన్నారు.శాసనసభ నిబంధనలు, సాంప్రదాయాల ప్రకారం చర్చకు నోటీసు ఇవ్వడం అనేది సాంప్రదాయని మంత్రి పయ్యావుల స్పష్టం చేశారు.ప్రభుత్వం తరపున చర్చకు ముందుకు వచ్చి స్టేట్మెంట్ ఇవ్వడం అనేది బాధ్యతాయుతమైన చర్యని దీనిని సంతోషించాల్సింది పోయి అడ్డుకోవడం సరికాదని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు.

## మహా కుంభమేళా తరహాలో

# 2027 గోదావరి పుష్కరాలు



(మొదటి పేజీ తరువాయి)

తూర్పు గోదావరిలో 102, పశ్చిమ గోదావరిలో 40, కోనసీమలో 175, ఏలూరులో 36, కాకినాడలో 5, పోలవరం జిల్లాలో 11 ఘాట్లు ఏర్పాటు చేయనున్నారు. పోలవరం జిల్లాలోని గుండాల మొదటి ఘాట్ కాగా, కోనసీమలోని అంతర్వేది, బలుసుతిప్ప, కాకినాడలో గోవలంక, పశ్చిమ గోదావరిలో నర్సాపురం ఘాట్లు ముఖ్య కేంద్రాలుగా ఉంటాయని మంత్రులు తెలిపారు.

పుష్కరాల తొలి రోజు, వారాంతాలు, అమావాస్య రోజుల్లో కోటి మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని, పవిత్ర స్నానం రోజున 2.25 కోట్ల మంది రాక ఉండవచ్చని అంచనా వేశారు. భక్తుల సౌకర్యార్థం పిండప్రదాన ఘాట్లు, పారిశుధ్యం, తాగునీరు, రోడ్లు, విద్యుత్, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. టెంట్ సిటీలు, మ్ స్టేలు ఏర్పాటు చేసి భక్తులకు వసతి కల్పించనున్నారు.

మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఆరు జిల్లాల్లో కనీసం మూడు జిల్లాల్లోనే 9.60 కోట్ల మంది భక్తుల రాక ఉండవచ్చని తెలిపారు. రాజమహేంద్రవరం, కొవ్వూరు ఘాట్ల వద్ద అధిక రద్దీ ఉంటుందని అంచనా వేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఆయా జిల్లాల జాయింట్ కలెక్టర్లు నోడల్ అధికారులుగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యమంత్రి సమీక్షకు ముందుగానే అన్ని వివరాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పుష్కరాల సందర్భంగా 391 ఆలయాల్లో చిన్నపాటి మరమ్మతులు, 43 ఆలయాల పునరుద్ధరణ చేపట్టనున్నట్లు తెలిపారు.


మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ తాగునీరు, పట్టణాల సౌందర్యవృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు చెప్పారు. మంత్రి నిమ్మల రామానాయుడు ఘాట్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తామని, పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళా భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని అన్నారు.

మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి 3000 కిలోమీటర్ల రహదారుల పనులు ముందుగానే ప్రారంభించాలని సూచించారు. మంత్రి కందుల దుర్గేష్ ముందస్తు ఏర్పాట్లకు రూ.60 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రద్దీ నియంత్రణకు ఏఐ సాంకేతికత వినియోగం, ఆర్టీజీఎస్‌తో సమన్వయం, బ్రిడ్జిలంక, పిచ్చుకలంక ప్రాంతాల్లో టెంట్ సిటీలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. జూన్‌లో రాజమహేంద్రవరంలో కర్టెన్ రైజర్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ప్రతీ ఎకరాకు నీటితో తెలుగు తల్లికి జలహారతి

(మొదటి పేజీ తరువాయి)

అందుకే పంట సీజన్ ను ముందుకు జరిపేలా మే 15 నాటికే నారుమళ్లకు నీరు ఇచ్చేలా ప్రణాళిక చేస్తున్నామన్నారు. దీనికి అనుగుణంగా స్థానిక ప్రజాప్రతినిధులంతా రైతులను చైతన్యవంతులను చేయాలని స్పష్టం చేశారు. 16 లక్షల హెక్టార్ల మైక్రో ఇరిగేషన్ తో దేశంలోనే అగ్రస్థానంలో ఏపీ ఉందని ముఖ్యమంత్రి వివరించారు. నీటి నిర్వహణ నుంచి పొదుపు చేసే వరకూ వివిధ కార్యక్రమాలను రైతులతో కూడిన నీటి వినియోగదారుల సంఘాలకు అప్పగిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భజలాల పెంపునకు కూడా పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని.. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సగటున 7.3 మీటర్ల లోతున భూగర్భజలాలు ఉన్నాయని రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న జల సంరక్షణా చర్యల కారణంగా సగటున 6 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయన్నారు. తద్వారా చాలా ప్రాంతాల్లో విద్యుత్ మోటార్ల ద్వారా విద్యుత్ వినియోగం కూడా తగ్గిందని.. రూ 91 కోట్ల మేర విద్యుత్ కూడా ఆదా అయ్యిందని వివరించారు. నదులు పారే చివరి రాష్ట్రంగా ఏపీకి ఉండే నీటి భద్రత



మరే రాష్ట్రానికీ లేదన్నారు. భూమినే జలాశయంగా మార్చి నీటి సంరక్షణ చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని.. తిరుమలలో 89 శాతం మేర పచ్చదనం ఉందన్నారు.

**పోలవరం-నల్లమల సాగర్ లింకు రెండు రాష్ట్రాలకూ లాభమే** : పోలవరం – నల్లమల సాగర్ అనుసంధాన ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని.. పొరుగు రాష్ట్రం దీనిపై అభ్యంతరాలను తెలియచేయాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి శాసనసభలో వ్యాఖ్యానించారు. గోదావరి నుంచి వృధాగా సముద్రంలోకి వెళ్లే వరద జలాలను మాత్రమే తరలించేలా ఈ ప్రాజెక్టు చేపట్టామని అన్నారు. గోదావరిపై ఎగువ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా.. దీనికి తాము ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుతో రెండు తెలుగు రాష్ట్రాలకూ మేలు జరుగుతుందన్నారు. గత పాలనలో గుండ్లకమ్మ గేట్లు కొట్టుకు పోతే వాటిని పెట్టేందుకు కూడా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని.. పోలవరం డయాఫ్రాం వాల్ కొట్టుకు పోయినా దానిని గుర్తించలేని పరిస్థితి సీఎం ఎద్దేవా చేశారు. తాను చేయని తప్పు కు అరెస్టు చేసిన తనను 53 రోజుల పాటు జైల్లో పెట్టారని సీఎం అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రతీ ఎకరాకూ నీరు ఇవ్వాలన్న లక్ష్యంతోనే పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. నీటి భద్రతను ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. కొందరు రాజకీయం కోసమే నీటి సమస్యల్ని తీసుకువస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రతీ ఎకరాకు సాగునీరు, ప్రతీ ఇంటికీ సాగునీరు, పరిశ్రమలకు నీరు ఇచ్చేలా సంకల్పంతో పనిచేస్తున్నామని సీఎం స్పష్టం చేశారు.

# త్వరలోనే విద్యుత్ శాఖలో నియామకాలు

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే 77 శాతం పైగా ఖాళీలు భర్తీ అయ్యే అవకాశం ఉందని ఆయన చెప్పారు. అదే విధంగా ఏఈల నియామక ప్రక్రియ కూడా త్వరలోనే ప్రారంభిస్తామని ఆయన స్పష్టం చేశారు. లైన్ మెన్ ల నియామకం పైనా ప్రభుత్వం సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని మంత్రి సభ్యులకు వివరించారు. అదే విధంగా క్షేత్ర స్థాయి విద్యుత్ అవసరాలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అందుబాటులో ఉన్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వినియోగించుకుంటున్నామన్నారు.

**రూ.8 వేల కోట్లతో ఆర్డీఎస్ఎస్ పనులు.... :** వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయం విద్యుత్ సరఫరా చేయడం కోసం రూ.8 వేల కోట్లతో ఆర్డీఎస్ఎస్ పనులు చేపట్టినట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ఫీడర్ లెవల్ బైఫర్కేషన్ ద్వారా అగ్రికల్చర్ ఫీడర్లను వేరు చేస్తున్నామని చెప్పారు. దీని ద్వారా గ్రామాల్లో ఎటువంటి





అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. ఇప్పటికే 75 శాతం పనులు పూర్తయ్యాయని, వచ్చే ఏప్రిల్ నాటికి 100 శాతం పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదే విధంగా విశాఖపట్నం వంటి తుపాను ప్రభావిత ప్రాంతాల్లో నష్టం కలుగకుండా అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి ప్రకటించారు. తుపానులు, వరదలు వచ్చినప్పుడు విద్యుత్ శాఖ ఉద్యోగులు ప్రాంతాలు, డిస్కంలతో సంబంధం లేకుండా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాలు వరద ప్రభావానికి గురైనప్పుడు ఉద్యోగులందరూ రాత్రి, పగలూ కష్టపడి 24 గంటల్లోనే ప్రజలకు విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ పునరుద్ధరణ చేపట్టినట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు.

# నరనరాన ‘నేషన్ ఫస్ట్’ భావజాలం... అదే బీజేపీ ప్రత్యేకత

(మొదటి పేజీ తరువాయి)

దేశ అభ్యున్నతిని ఏకైక ధ్యేయంగా తీసుకుని నిరంతరం పరితపించే పార్టీ బీజేపీయే అని స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం భాగంగా గుంటూరు జిల్లా కార్యాలయంలో కోస్తాంధ్ర జోన్ సమావేశం నిర్వహించారు. విజయవాడ, గుంటూరు, పల్నాడు జిల్లాల నాయకులు పాల్గొన్న ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మార్చి 7 నుంచి ఏప్రిల్ 14 వరకు మండల స్థాయిలో జరిగే ప్రశిక్షణ కార్యక్రమాల్లో వక్తలు పార్టీ సిద్ధాంతాలు, చరిత్ర, లక్ష్యాలను కార్యకర్తలకు సమగ్రంగా వివరించాలని మాధవ్ సూచించారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం కేవలం రాజకీయ అధికారంకోసం గానీ, మతపరమైన కారణాలకోసం గానీ కాదని, సర్వమత సమభావంతో దేశ సౌభాగ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్న పార్టీ అని పేర్కొన్నారు. అంత్యోదయ, వికసిత భారత్ లక్ష్యాలతో ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు.

స్వాతంత్రం అనంతరం జనసంఘ్ దశలోనే జాతీయవాదానికి మద్దతుగా పార్టీ ఓట్లు సాధించి, పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం పొందిందని గుర్తుచేశారు. దేశ భద్రత కోసం అణు సామర్థంపై అప్పటినుంచే దూరదృష్టి ఉన్నదని తెలిపారు. తరువాతి దశల్లో జాతీయ రాజకీయాల్లో కీలక భూమిక పోషిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లోనూ ఎంపీలను గెలిపించుకున్నామని పేర్కొన్నారు. స్వర్ణ





చతుర్భుజి రహదారులు, గ్రామీణ సడక్ యోజన, అంత్యోదయ అన్న యోజన, గృహ పథకాలు వంటి కార్యక్రమాలు వికసిత భారత్ లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.

గత పదకొండు సంవత్సరాల్లో దేశం ఆర్థిక వృద్ధిలో మూడో స్థానానికి చేరిందని, రైతులకు సాయిల్ హెల్త్ కార్డ్, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, పంట బీమా వంటి పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. ఆరోగ్య భద్రత కోసం ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.

రెండో కాలంశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో “సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్” నినాదంతో సమూల మార్పులు తీసుకువచ్చారని అన్నారు. ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, ఉజ్వల యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛ భారత్ అభియాన్ వంటి పథకాలు కోట్లాది కుటుంబాలకు లబ్ధి చేకూర్చాయని తెలిపారు. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య రామ మందిర నిర్మాణం వంటి చారిత్రాత్మక నిర్ణయాలను ప్రస్తావించారు.

మూడో కాలంశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు మాట్లాడుతూ, ప్రతి కార్యకర్త ప్రధాని మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించి, పోలింగ్ బూత్ స్థాయిలో ప్రసారం చేయాలని సూచించారు. జనతా వారధి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను స్వీకరించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో బీజేపీ జెండా దిమ్మె ఏర్పాటు చేసి జియో ట్యాగింగ్ చేయాలని పిలుపునిచ్చారు.

నాలుగో కాలంశంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ కేశవ్ కాంత్ మాట్లాడుతూ, సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగిస్తూ పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిట్రా శివన్నారాయణ, సీనియర్ నాయకుడు జూపూడి రంగరాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# సోము వీర్రాజుపై వైసీపీ దురుసు ప్రవర్తన... బీజేపీ తీవ్ర ఆగ్రహం

- **ఇదే విధంగా కొనసాగితే వైసీపీకి తగిన బుద్ధి చెబుతాం**
- **బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి**



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు పై వైసీపీ సభ్యులు దురుసుగా ప్రవర్తించిన ఘటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ సంఘటనపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇది అప్రజాస్వామిక చర్య అని ఖండించింది.

ఈ అంశంపై బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి స్పందిస్తూ, వైసీపీ ఎమ్మెల్సీ ఇజ్రాయిల్‌తో పాటు పలువురు సభ్యులు ప్రణాళికాబద్ధంగా సోము వీర్రాజు వైపు దూసుకెళ్లిన తీరు గమనించాల్సిన అంశమని అన్నారు. సభలో ప్రజా సమస్యలను లేవనెత్తడాన్ని సహించలేకే ఈ విధంగా ప్రవర్తించారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ అసహనంతో వ్యవహరిస్తోందని, ఇది వారి రాజకీయ దౌర్బల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.

ప్రజలు ఇప్పటికే వైసీపీకి తగిన గుణపాఠం నేర్పారని, అయినప్పటికీ ఆ పార్టీ నాయకులు తమ వైఖరిని మార్చుకోకపోవడం విచారకరమని దయాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. శాసనసభలు, శాసనమండలులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలని, అక్కడ శారీరకంగా అడ్డుకోవడం లేదా బెదిరించే విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు.

ఇలాంటివి పునరావృతమైతే బీజేపీ తగిన విధంగా ప్రతిస్పందించేందుకు సిద్ధంగా ఉంటుందని హెచ్చరించారు. అయితే తమ పార్టీ ఎప్పటికీ రాజ్యాంగబద్ధ, చట్టబద్ధ మార్గాల్లోనే పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో సభా గౌరవాన్ని కాపాడాలని, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# 7926 గ్రామాల్లో రీ సర్వే పూర్తి

- **మరో 2998 గ్రామాల్లో కొనసాగుతున్న రీ సర్వే**
- **ఆలస్యమైనా... తప్పులకు ఆస్కారం లేకుండా నిర్వహణ**
- **ఇప్పటి వరకు 19 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ**
- **శాసనసభలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్**




**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : శాసనసభలో గురువారం టీడీపీ ఎమ్మెల్యేలు రీ సర్వేపై అడిగిన ప్రశ్నకు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సమాధానమిచ్చారు. గత ప్రభుత్వంలో తొందరపాటు కారణంగా తప్పుల తడకగా రీ సర్వే సాగిందని అన్నారు. రీ సర్వే 1.0పై గ్రామ సభలు నిర్వహిస్తే 2.79 లక్షల ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. వీటిల్లో విస్తీర్ణం తేడాలకు సంబంధించి ఇప్పటికే 98 శాతం సమస్యలను పరిష్కరించామని చెప్పారు. దాదాపు 7.5 లక్షల జాయింట్ జాయింట్ ఎల్పీఎమ్ ల సమస్యలు వచ్చాయని, వాటిల్లో 2.98 లక్షలు పరిష్కరించామన్నారు. మిగిలిన వాటిని మార్చి నెలాఖరు లోపు పరిష్కరిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం రీసర్వే 1.0 లో ప్రభుత్వ భూముల రీసర్వేకు మాత్రమే రోవర్స్ ను ఉపయోగించిందని, ప్రయివేట్ భూముల రీసర్వేలో రోవర్లను ఉపయోగించకుండా కేవలం డ్రోన్ల ద్వారా తీసిన డిజిటల్ ఇమేజస్ (ఓఆర్ఐ)ల ఆధారంగా మాత్రమే రీసర్వే చేసిందని, దీంతో చాలా చోట్ల ప్రయివేట్ భూముల విస్తీర్ణంలో తేడాలు వచ్చాయని తెలిపారు. దీనికి తోడు రీసర్వేలో భాగంగా గ్రౌండ్ ట్రూటింగ్(భూమిపై సర్వే) నిర్వహించే ముందు, నిర్వహించిన తర్వాత భూ యజమానులకు సరైన సమాచారం ఇవ్వలేదన్నారు. రీసర్వే కాలం మొత్తాన్ని కేవలం 90 రోజుల్లోనే పూర్తి చేశారని, దీంతో సరైన ప్రమాణాలు పాటించకుండా హడావిడిగా రీసర్వే చేశారని అన్నారు. రీసర్వే చేసే సమయంలో భూ యజమానులు లేకపోవడం, వారి భూమి హద్దులు స్పష్టంగా చెప్పేవారు లేకపోవడంతో అధిక సంఖ్యలో జీశీఅత్ న్రావీం (శ్రీఖఅస జూఖతీఎవశ్రీ ఝజూం) లు ఏర్పడ్డాయన్నారు. రీసర్వే పూర్తయినప్పటికీ జీశీఅత్ న్రావీం (శ్రీఖఅస జూఖతీఎవశ్రీ ఝజూం) కారణంగా రైతులు ప్రభుత్వం నుండి పొందాల్సిన రుణాలు, రాయితీలను పొందలేకపోయారు. దీంతో రీసర్వే 1.0 పట్ల రైతులు ఆందోళన చెందారన్నారు. తన ప్రచార పిచ్చి కోసం జగన్ రెడ్డి రీసర్వే భూముల సరిహద్దు రాళ్లపై తన పేరు, బొమ్మను ముద్రించుకున్నారని, దీని వల్ల 660 కోట్ల రూపాయాల ప్రజాధనాన్ని మట్టిపాలు చేశారని అన్నారు. దాదాపు 77,98,516 సర్వే రాళ్లను సేకరించి ఒక్కొరాయికి దాదాపు 846 రూపాయలు ఖర్చు చేశారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం రీ సర్వే 2.0ను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 19 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాల పంపణీ చేశామని, రీ సర్వే పూర్తయిన వరకు మరో 14 లక్షల పాస్ పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉందలన్నారు. కొత్త పాస్ పుస్తకంపై రాజముద్రతోపాటు డైనమిక్ క్యూర్ కోడ్ ను ముద్రించినట్లు చెప్పారు. మొత్తం 15 రకాల రక్షణ అంశాలను పాస్ పుస్తకాల్లో చేర్చినట్లు చెప్పారు. రీ సర్వే చేసిన గ్రామాల్లో తప్పులు సరిదిద్దేందుకు, రీ సర్వే చేయబోయే గ్రామాల్లో పకడ్బందీగా నిర్వహించేందుకు ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆగిపోవడానికి జగనే కారణం

(మొదటి పేజీ తరువాయి)

పేరు చెప్పి, పైపులు తెచ్చి ప్రాజెక్టు సైట్ లో పెట్టారు, తరువాత మట్టి పనులు చేసి 900 కోట్ల రూపాయలు బిల్లులు చేసుకున్నారు. ఇక్కడ కూడా ఒక్కచుక్కనీరు ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేశారు. ఆవులపల్లి, బుదివేడు, నేతిగుంటపల్లి రిజర్వాయర్ల పేరు చెప్పి మట్టి పనులు చేశారు. ఈ పనులకు పర్యావరణ అనుమతులు లేకపోవడంతో 100 కోట్ల జరిమానా విదించింది. ఇలా కేవలం జేబులు నింపుకోవడానికే చేసిన పనులు తప్ప, రాయలసీమ పై ప్రేమతో కాదని, తేల్చి చెప్పారు. రాయలసీమ కి ద్రోహం చేసింది ఎవరో ప్రజలే తేల్చి చెబుతున్నారని అన్నారు మంత్రి నిమ్మల. పోతిరెడ్డిపాడు నుండి ఈఏడాది 203 టిఎంసిల నీటిని తీసుకుని రాయలసీమ కు తరలించాం. రాయలసీమకు ఎంతో కీలకమైన గోరకల్లు రిజర్వాయర్ ప్రమాదంలో ఉంటే, కడప జిల్లాకు, పులివెందులకు నీళ్ళు రావని తెలిసినా కూడా మరమ్మత్తులకు 60 కోట్ల నిధులు కావాలని అధికారులు కోరినా గత ముఖ్యమంత్రి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు.

పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు



ఆధారంగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై బురద చల్లాలని అను కోవటం మీ అవివేకమని ఖండించారు. ఆ మాటకొస్తే అప్పటి టిఆర్ఎస్ మంత్రి హరీష్ రావు, అప్పటి ముఖ్యమంత్రి జగన్ తో మాట్లాడి మేమే సీమ ఎత్తిపోతల పథకం ఆపించామని చెప్పారు. నీళ్లు కావాలా, రాజకీయ ప్రయోజనాలు కావాలా అని అడిగితే నాటి మీ సీఎం జగన్మోహన్ రెడ్డి నీళ్లకు, నీళ్లు వదిలేసారని వార్తలు వచ్చాయని రామానాయుడు చెప్పారు. దీనికి మీరేం సమాధానం చెబుతారని వైసిపి సభ్యులను నిలదీశారు. పొరుగు రాష్ట్ర నేతలు వారి రాజకీయ లబ్ధి కోసం ఏవేవో అంటారు. మాట్లాడుతారు. కానీ ఇక్కడున్న మీరు వాస్తవాలు ఆధారంగా మాట్లాడాలి కదా అని రామానాయుడు ప్రశ్నించారు.

అసలు సీమ ఎత్తిపోతల పథకం ఎందుకు ఆగింది, ఎవరి హయాంలో ఆగింది×? తెలిసి ఉండే మాట్లాడుతున్నారా అంటూ రామానాయుడు సూటిగా ప్రశ్నించారు. 2020 ఫిబ్రవరి 20న అధికారంలో ఉన్నది. జగన్మోహన్ రెడ్డా, చంద్రబాబునాయుడా అని రామానాయుడు ప్రశ్నించారు. అదే ఏడాది అక్టోబర్ 29న ఈ ప్రాజెక్టుకి అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టవద్దని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) ఉత్తర్వులు ఇచ్చిన సంగతి వాస్తవమా? కాదా? అంటూ ఆ ఉత్తర్వులు ప్రతుల్ని చూపించారు. అయినా వైకాపా ప్రభుత్వం స్వార్ధ చింతనతో ఎన్జీటీ ఉత్తర్వులను ఉల్లంఘించి పనులు ప్రారంభించిందన్నారు. దీంతో 2021 జులై 7వ తేదీన ఎన్జీటీ స్పందించి డి పి ఆర్ కి విరుద్ధంగా జరిగిన అన్ని పనులను నిలిపివేయమని స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చిన సంగతి మంత్రి రామానాయుడు శాసన మండలి దృష్టికి తీసుకువచ్చారు. అప్పుడు వైకాపా ప్రభుత్వమే అధికారంలో ఉంది కదా, మరి నిద్రపోయారా అంటూ నిలదీశారు. చేసిన తప్పు సరిదిద్దుకోవటానికి రాయలసీమ ఎత్తిపోతల పథకం ఉద్దేశం సాగునీటికి కాదు, కేవలం తాగునీటి కోసం మాత్రమే అని 2023 ఆగస్టు 11వ తేదీన 364 జీవో ద్వారా అఫిడవిట్ ఇచ్చి లిఖితపూర్వక అబద్ధం ఆడింది మీరు కదా అని రామానాయుడు వాస్తవాలను సభ ముందు ఉంచారు. ఆ తదనంతరం 2024 మార్చి 22వ తేదీ తమ ఉత్తర్వులు కాదని పనులు చేపట్టినందుకు ఎన్జీటీ 2.65 కోట్లు జరిమానా విధించిందని రామానాయుడు చెప్పారు.

అప్పుడు ఉన్నది వైకాపా ప్రభుత్వమే కదా. చంద్రబాబు నాయుడుకి ఏరకంగా ఈ ప్రాజెక్టు సంబంధం ఉంది? అని ధ్వజమెత్తారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం 2020లో మొదలెట్టి. ఆ తరువాత నాలుగేళ్లపాటు అధికారంలో ఉండి కూడా పూర్తి చేయలేని చేతకాని ప్రభుత్వం, చేతకాని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాదా అంటూ రామానాయుడు ఎద్దేవా చేశారు.

# జనాభా లెక్కల సేకరణలో ముందంజలో ఉందాం



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** జనాభా లెక్కల సేకరణలో ముందంజలో ఉందామని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. జనాభా లెక్కల సేకరణ – 2027 – ఇళ్ల జాబితా తయారీ, కుటుంబ జనాభా గణన అంశంపై జిల్లా, మున్సిపల్ కార్పొరేషన్, మండల స్థాయి అధికారుల మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో గురువారం ముగిసింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విజయవంతంగా పూర్తి చేయుటకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో అవగాహన పొందిన పరిజ్ఞానంతో మంచి డేటా సేకరణ చేయాలని కోరారు. జనాభా లెక్కల సేకరణకు ఒక ప్రత్యేకత ఉందని మొట్టమొదటి సారిగా డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొని నిర్వహించిన వారికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, జనాభా లెక్కల సేకరణ కార్యనిర్వహణ అధికారి మరియు జాయింట్ డైరెక్టర్ ప్రసన్న కుమార్, గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, ముఖ్య ప్రణాళిక అధికారి పి.శేష శ్రీ,, మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ హేమ మాలిని, జిల్లా ఇన్ ఛార్జ్ అధికారి వి. ఆది లక్ష్మీ, శిక్షకులు సి. హెచ్.వి. రమణ, ఎం. స్వాతి, తహసీల్దార్లు, ఎం.పి.డి.ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చేతిలో ప్రభుత్వం ... వాట్సాప్ గవర్నెన్స్




**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రజల చేతిలో ప్రభుత్వం, వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజల్లో అవగాహన కల్పించుటకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద స్టాండిలను ఏర్పాటు చేశారు. ప్రజలందరికీ వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కలుగుటకు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా యోచించి ఏర్పాటు చేశారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజలకు సేవలు అందించడానికి ఉపయోగించే డిజిటల్ గవర్నెన్స్ మోడల్ అన్నారు. ప్రజలు స్మార్ట్‌ఫోన్‌లో నేరుగా ప్రభుత్వ సేవలను పొందవచ్చున్నారు. మన మిత్రగా నామకరణం చేసిన ఈ యాప్ ద్వారా జనన, మరణ, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు, విద్యా సేవలు, పెన్షన్, నీటి కనెక్షన్, భూమి/ఆస్తి సేవలు, గ్రామ/పట్టణ సేవలు తదితర సేవలు ఫోన్ ద్వారా పొందవచ్చున్నారు. వాట్సప్ +91-95523-00009 నంబర్ ద్వారా సేవలు పొందవచ్చని చెప్పారు. ఆ నంబరుకు హాయ్ అని మెసేజ్ పంపించడం ద్వారా సేవలు పొందవచ్చని చెప్పారు. ప్రజలకు సులభ, వేగవంతమైన సేవలు అందుబాటులోకి తేవడం, ప్రభుత్వ కార్యాలయాలకు ప్రయాణం, సమయం, ఖర్చు తగ్గించడం, సర్టిఫికెట్లను డిజిటల్ గా అందించడం జరుగుతుందని చెప్పారు.

## 7 లక్షల ఎల్వోసీ చెక్కు అందజేత.



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** అనారోగ్యంతో బాధపడుతున్న మంగళగిరి బాప్టిస్ట్ పేటకు చెందిన కట్టెపోగు అనిల్ కుమార్ కి మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 7 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్వోసీ) మంజూరు పత్రాన్ని గురువారం భాధితుని ఇంటికి వెళ్లి అందజేశారు. మంజూరు పత్రాన్ని అందజేసిన వారిలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ కమిటీ సభ్యులు కొదమల సురేష్, వార్డు ప్రధాన కార్యదర్శి బుల్లా పిచ్చియ్య, పట్టణ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి బుల్లా కోటి, నాయకులు బుల్లా రాము, రావూరి విజయానంద్, కట్టెపోగు దాసు, కలకోటి సత్తయ్య, మిట్ట రాజేశ్వరి లు ఉన్నారు.

## టార్చి లైట్ వెలుగుల్లో ప్రసవం బాధాకరం

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసే వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. మన్యం జిల్లాల్లో ఒక మహిళ టార్చ్ లైట్ కింద ప్రసవించటం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుఖప్రసవాలపై గిరిజన గర్భిణీ మహిళలకు అవగాహన అవసరం అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా అనంతగిరి మండలం లుంగపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మల్లిపాడు గ్రామానికి చెందిన సుమిత్ర సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో డోలిమోతల నడుమ టార్చి లైట్ వెలుగుల్లో ప్రసవించడం బాధాకరమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ ఆవేదన వ్యక్తం చేశారు. అత్యాధునిక వైద్య పరికరాలు వైద్య సేవలు అందుబాటులో ఉన్న ఈ కాలంలో కూడా ఏజెన్సీ ప్రాంత మహిళలకు ఇలాంటి ప్రసవాలు జరగటం శోచనీయం. గిరిజన గర్భిణీలను ప్రసవానికి 15 రోజుల ముందుగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేర్చి వైద్యుల పర్యవేక్షణలో జరిగే సుఖ ప్రసవాల లాభాలను వివరిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మహిళా కమిషన్ సైతం ఇటువంటి అవగాహన కార్యక్రమాలపై ప్రణాళికలు రచిస్తుందని తెలిపారు. ప్రసవాలను వైద్యుల పర్యవేక్షణలో సాఫీగా జరపడమే మాతృమూర్తులకు మనం ఇచ్చే గౌరవమన్నారు. మరలా ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా వారిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. గిరిజన ప్రాంతాల్లోని 100 మారుమూల గ్రామాలకు చేరువయ్యేలా ముఖ్యంగా గర్భిణీలను డోలీల మీద మోసే పరిస్థితి లేకుండా ఫీడర్ అంబులెన్స్‌లను ప్రభుత్వం పునరుద్ధరించిందన్నారు. అదే విధంగా ప్రసవానికి 15 రోజుల ముందే గర్భిణీలను ఆసుపత్రి సమీపంలోని బర్త్ వెయిటింగ్ మ్స్‌కు తరలించే కార్యక్రమాన్ని ప్రభుత్వం పటిష్టం చేసిందని శైలజ చెప్పారు.

# అసైన్డ్ భూముల చట్టం సవరణకు శాసనసభ ఆమోదం

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రాభివృద్ధి, యువతకు ఉపాధి తోపాటు అసైనీదారులకు స్థిరమైన, అదనపు ఆదాయం కల్పించడం కోసం అసైనీ చట్టానికి సవరణ తీసుకొస్తున్న రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన చట్ట సవరణ ప్రతిపాదనను శాసనసభలో ప్రవేశ పెట్టగా సభ్యులు ఆమోదించారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు, విశాఖలో డేటా సెంటర్ల ఏర్పాటుకు పునరుత్పాదక విద్యుత్ పరిశ్రమల(గ్రీన్ ఎనర్జీ) ఏర్పాటు చాలా కీలకమన్నారు. దేశంలోనే మొదటి సారిగా అనకాపల్లిలో గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీని ప్రారంభించమని, అదేవిధంగా కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంటును కూడా ప్రారంభించామని చెప్పారు. పునరుత్పాదక విద్యుత్(క్లీన్ ఎనర్జీ) ప్రాజెక్టుల ఏర్పాటుకు 10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని, ఈ



పెట్టుబడులన్నీ గ్రౌండ్ అయితే దాదాపు 7.5 లక్షల మందికి ఉపాధి దోరుకుతుందని, దీంతో మొత్తం రాష్ట్ర ఆర్థికాభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలంటే కొన్ని చోట్ల అసైన్డ్ భూములు అవసరమని, అందకే లీజు ప్రాతిపదికన ఆ భూములు తీసుకునేందుకు చట్ట సవరణ చేస్తున్నట్లు చెప్పారు. 20 లక్షల మంది ఉపాధి కల్పించాలన్న కూటమి ప్రభుత్వ లక్ష్యం నేరవేరడంలో ఈ చట్ట సవరణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రజలపై ఉన్న విద్యుత్ ఛార్జీల భారాన్ని మరింత తగ్గించడానికి కూడా ఈ చట్ట సవరణ ఉపయోగపడుతుంది. ఇప్పటికే యూనిట్ పై 13 పైసలు తగ్గించాం. భవిష్యత్తులో మరింత తగ్గిస్తామన్నారు. క్లీన్ ఎనర్జీ ఉత్పాదన ఎంత ఎక్కువ పెరిగితే విద్యుత్ ఉత్పత్తిపై పెట్టే ఖర్చు అంత తక్కువ అవుతుందన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ లో భాగంగా నెట్ జీరో కార్బన్ స్థాయికి చేరుకోవాలన్న లక్ష్య సాధనకి ఈ చట్ట సవరణ దోహద బడుతుందన్నారు. అసైనీదారులు పూర్తి సమ్మతితో, వారి అంగీకరించిన తర్వాతే వారి వద్ద నుండి భూములు లీజుకు తీసుకుంటామన్నారు. ఈ భూములు లీజుకు ఇవ్వడం ద్వారా ఎకరానికి 31 వేల రూపాయల నికర ఆదాయం అసైనీదారులకు లభిస్తుందని, ఏడాదంతా వారి పోలంలో కష్టపడి పని చేసినా కచ్చితంగా ఆదాయం వస్తుందో రాదో తెలియని పరిస్థితని, ఒక వేళ ఏదైనా కారణం రీత్యా పంట నష్టపోతే పెట్టుబడి నష్టమే కాకుండా వారి శ్రమ విలువ కూడా కొల్పొతారని అన్నారు. అయితే వారి భూములను లీజుకు ఇవ్వడం ద్వారా లీజు ద్వారా నికరమైన ఆదాయం తోపాటు వారు ఏడాది పాటు శ్రమ చేసుకోవడం ద్వారా కూడా నికరమైన ఆదాయం లభిస్తుందన్నారు. మరోవైపు ప్రతి రెండేళ్ల ఒకసారి ఐదు శాతం లీజు పెంచడం జరుగుతుందన్నరు. అసైన్డ్ భూముల్లో చాలా చోట్ల బంజరు భూములు ఉన్నాయని, వీటిని లీజుకు ఇవ్వడం ద్వారా అసైనీలకు అదనపు ఆదాయం వస్తుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

## రాజధాని అమరావతి అభివృద్ధిని అడ్డుకునే కుట్రలు ఆరంభమయ్యాయి!

- **ఈ దురుద్దేశంతో ఆళ్ల రామకృష్ణారెడ్డి విషం కక్కారు.!**
- **మూడు రాజధానుల ఉద్యమం ఫెయిల్ అయింది.**
- **న్యాయవాది వైఎస్ఆర్సిపి నాయకులు పచ్చల శ్యాంబాబు**



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** రాజధాని అమరావతిని అడ్డుకునే కుట్రలు ఆరంభమయ్యాయని న్యాయవాది, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చల శ్యాంబాబు అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం మంగళగిరిలోని ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వైఎస్ఆర్ సీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కె) ఇటీవల ప్రెస్ మీట్ నిర్వహించి చేసిన వ్యాఖ్యలను శ్యాంబాబు తీవ్రంగా ఖండించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు మ్యాప్ లో మార్పులు, చేర్పులు చేశారంటూ ఆర్కే వ్యాఖ్యానించటం సరికాదని అన్నారు. రాజధాని అమరావతి అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అభివృద్ధి ఆగిపోవాలి నిధులు రాకూడదు అన్న కుట్రతో ఆళ్ల రామకృష్ణారెడ్డి అండ్ కో బ్యాచ్ పయనమైందని విమర్శించారు. లింగమనేని రమేష్ కు లబ్ధి చేకూరేలా ఇన్నర్ రింగ్ రోడ్డు ను ఆయన భూముల ప్రక్క నుండి వెళ్లేలా చంద్రబాబు డిజైన్ చేశారని ఆర్కే ఆరోపించారని శ్యాంబాబు అన్నారు. మరి అలాగైతే 2019 నుంచి 2024 వరకు జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నారు మీరు మంగళగిరి ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు పేదల భూముల్లో నుంచి వెళ్లేలా ఎందుకు ప్రయత్నించలేదు అన్న అంటూ ఎద్దేవా చేశారు. అభివృద్ధి జరుగుతున్న క్రమంలో రకరకాల ప్రాజెక్టులు వస్తుంటాయని తెలిపారు. లింగమనేని రమేష్ నుండి చంద్రబాబు కోట్ల రూపాయల భూముల్ని ఎకరం కేవలం ఎనిమిది లక్షలకు కొనుగోలు చేశారని ఆర్కే విమర్శించిన విషయాన్ని శ్యాంబాబు గుర్తు చేశారు. కంతేరు చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో మీకు దాదాపు 20 ఎకరాలు పొలం ఉంది. దానికి రేటు పెరుగుతుంది కదా. మరి మీరు ఐటీ కడుతున్నారా అంటూ ప్రశ్నించారు. గుడ్డ కాల్చి ఎదుటి వ్యక్తి మీద వేసే సమయంలో ఆలోచించుకొని మాట్లాడాల్సిన అవసరం ఉందని మంచో చెడు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ విధంగా ఆర్కె చంద్రబాబుపై కేసులు వేసి మీ దృష్టిని ఆకర్షించాలని తద్వారా అక్రమంగా సంపాదించిన సంపాదనతో ఎన్నికల్లో ఏదో ఒకచోట ఎమ్మెల్యే టికెట్ తీసుకుని ప్రజాక్షేత్రంలోకి రాకుండా పోటీ చేయాలని చూస్తున్నారు మీరు అప్రమత్తంగా ఉండండి జగనన్న అంటూ శ్యాం బాబు సూచించారు. గౌతమ బుద్ధుడు నడిచిన నేల అమరావతి ఇటువంటి ప్రాంతంలో రాజధాని రావడం ఈ ప్రాంత వాసిగా సంతోషిస్తూ, ఈ ప్రాంతం పై నేను అభిమానాన్ని చాటుకుంటున్నాను. అని అన్నారు. స్వాతంత్ర్యానికి ముందు, స్వాతంత్రానికి తర్వాత కానీ ఒక రక్తపు బొట్టు చెందకుండా వేల ఎకరాలను రైతుల నుండి సమీకరించిన దాఖలాలు లేవు అని గుర్తు చేశారు. కానీ రాజధాని అమరావతి నిర్మాణానికి రైతుల్ని ఒప్పించి 33 వేల ఎకరాల పైచిలకు భూముల్ని సమీకరించి ఆ భూములను కొంత రైతులకు పంచి మరి కొంత అభివృద్ధి చేయడానికి ఉపయోగిస్తున్నారు అని పేర్కొన్నారు. ఇది చరిత్ర అని ఈ విధమైన అభివృద్ధికి విజ్ఞతతో సహకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. 2022లో జగనన్న సీఎంగా ఉన్నప్పుడు సిఐడి అధికారులను మనం ప్రలోభ పెట్టాం అనేది నిజం అయితే నేడు జరిగింది కూడా నిజం అప్పుడు ప్రలోభ పెట్టలేదు అంటే నేడు జరగలేదని అర్థం అంటూ వ్యాఖ్యానించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు ను బూచిగా చూపి రాజధానిపై ఆర్కే విషం కక్కుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు.

**శాంతి భద్రతలు ఆరోజు జగనన్న చేతుల్లోనే ఉన్నాయి... :** ఆర్కే అన్న ఒకసారి గుర్తుకు తెచ్చుకో మన జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సైతం శాంతిభద్రతలు జగన్మోహన్ రెడ్డి చేతుల్లోనే ఉన్నాయని శ్యాంబాబు తెలిపారు. అప్పట్లో మేకతోటి సుచరిత, తావేటి వనితలకు మొక్కుబడిగా ంమంత్రి పదవులను ఇచ్చినప్పటికీ మాట్లాడే కనీస స్వేచ్ఛ లేకుండా చేశారని విమర్శించారు. నేడు ం మంత్రి అనితకు ఉన్న స్వేచ్ఛ ఆరోజు ఎక్కడ ఉంది ఒక ంగార్డును కూడా బదిలీ చేయించుకోలేని పరిస్థితులను మర్చిపోతే ఎలా అని ప్రశ్నించారు. మనం ఎమ్మెల్యేలు ఎంపీలు కావచ్చు కానీ ఐపీఎస్ అధికారులం కాలేము కదా అని అన్నారు. కానీ ఒక ఐపీఎస్ అధికారి ఉద్యోగ విరమణ తర్వాత ప్రజా ప్రతినిధిగా పోటీ చేసి గెలిచే అవకాశం ఉంటుంది అని పేర్కొన్నారు. పార్టీ అధికారంలో ఉన్న ఐదేళ్లు మీరు ఎమ్మెల్యేగా ఉండి సొంత పార్టీ ప్రతిపక్ష పార్టీ నేతలపై తప్పుడు కేసులు పెట్టలేదా అటువంటి మీపై ఏ క్రిమినల్ కేసు పెట్టాలి అని ప్రశ్నించారు. డిజిపి కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న టిడిపి జాతీయ కార్యాలయం పై ఆనాడు దాడి జరిగితే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఎందుకు స్పందించలేదని శ్యాంబాబు అన్నారు.

**3 రాజధానుల ఉద్యమానికి రమ్మంటే ససేమిరా అన్నాను... :** గతంలో మాజీ ఎంపీ నందిగం సురేష్ 3 రాజధానుల ఉద్యమానికి మద్దతు తెలపాలని తనను ఆహ్వానిస్తే వచ్చే ప్రశక్తి లేదని తేల్చి చెప్పానని పచ్చల శ్యాంబాబు అన్నారు. మూడు రాజధానుల ఉద్యమం ఫెయిల్ అని అమరావతి ఉద్యమం సక్సెస్ అని తెలిపారు. కౌంటర్ ఉద్యమాలు సక్సెస్ అయిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. 33,000 ఎకరాలు అమరావతి నిర్మాణానికి సరిపోదంటూ ఆనాడు అసెంబ్లీ సాక్షిగా జగన్మోహన్ రెడ్డి తెలిపారని తిరిగి ముఖ్యమంత్రి అయ్యాక మూడు రాజధానులు అంటూ ప్లేట్ మార్చేశారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి తీసుకునే నిర్ణయాల్లో తప్పు ఉన్నా దానిని ఖండిస్తానని తెలిపారు. రాజధాని అమరావతి అభివృద్ధి అద్భుతంగా జరుగుతోందని ఇందులో తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. తాను వైఎస్ఆర్సిపి లోనే ఉన్నానని అదే పార్టీలో కొనసాగుతానని పార్టీ మారబోనని స్పష్టం చేశారు.

## నేడు సైన్స్ సమగ్ర మహోత్సవ్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ సైన్స్ సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ సమగ్ర మహోత్సవ్ 2K26 రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల నూతన ఆవిష్కరణలకు ఒక గొప్ప వేదికగా నిలిచింది. విజయవాడలోని గాంధీనగర్ లో చిట్టూరి పబ్లిక్ స్కూల్ లో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చేతులు మీదుగా ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున మొత్తం 26 రాష్ట్ర స్థాయి విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారు... ఫిబ్రవరి 27, 2026 న జాతీయ విజ్ఞాన దినోత్సవానికి ముందురోజు ఘనంగా ముగింపు కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా విజేతలకు ప్రతిభా పురస్కారాలు, సర్టిఫికెట్లు, ప్రత్యేక మెంటార్షిప్ అవకాశాలు మరియు సమ్మర్ ఇన్నోవేషన్ క్యాంప్లో ప్రవేశం, పాల్గొన్న ప్రతి విద్యార్థికి డిజిటల్ సర్టిఫికెట్ ప్రదానం వంటివి మంత్రి చేతులు మీదుగా ప్రధానం చేయబడును.. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఎంటీ కృష్ణబాబు, ఎంపీ కేశినేని శివనాథ్, స్థానిక ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొంటారు.

ఈ మహోత్సవంలో రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి 29,435 మంది విద్యార్థులు, 12,528 జట్లు మరియు 4,118 పాఠశాలలు పాల్గొనడం జరిగింది. తరగతి గదులు ఆవిష్కరణ ప్రయోగశాలలుగా మారి, ముడి పదార్థం సృజనాత్మక పరిష్కారాలుగా రూపాంతరం చెందాయి. ఈ కార్యక్రమం ద్వారా వేలాది మంది విద్యార్థులు తమ ఆలోచనలను ప్రయోగాత్మక నమూనాలుగా మార్చి సృజనాత్మకతను ప్రదర్శించారు.

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పాఠశాలలోనూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల విద్యార్థులందరికీ సమాన అవకాశాలు కల్పించడం.. ఈ సైన్స్ ఇన్నోవేషన్ పోటీ యొక్క ప్రత్యేకత.. విద్యార్థులు స్వయంగా తమ ప్రాజెక్టులను ఆలోచించి నమూనాలను రూపొందించగా, ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు వాటిని పరిశీలించి అధికారిక పోర్టల్లో అప్లోడ్. అత్యంత పారదర్శకతను మరియు సమగ్ర మూల్యాంకనాన్ని నిర్ధారించింది. పాఠశాల స్థాయిలో ప్రాజెక్ట్ ల తయారీ, మండల మరియు జిల్లా స్థాయిలో ఎంపికలు, తదనంతరం రాష్ట్ర స్థాయి మూల్యాంకన... ప్రాజెక్టులు ఆవిష్కరణ, శాస్త్రీయస్పష్టత, ఆచరణ, సమిష్టి కృషి మరియు పర్యావరణహిత దృక్పథం వంటి ప్రమాణాల ఆధారంగా నిపుణుల జ్యూరీ ద్వారా అత్యంత పారదర్శకంగా 4 దశల్లో ఈ ఎంపికలు జరిగాయి..

సైన్స్ సమగ్ర మహోత్సవ్ 2కె26, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్లో స్థానం పొందేందుకు ప్రయత్నిస్తోంది. ఇది కేవలం ఒక పోటీ మాత్రమే కాదు – ప్రతి చిన్నారి లోని ఆవిష్కరణ సామర్థ్యాన్ని వెలికి తీసే ఉద్యమం. శాస్త్రీయంగా శక్తివంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది ఒక బలమైన అడుగు.

# ఏపీ పర్యాటక రంగానికి ఏపీటీడీసీ వెన్నెముక

(మొదటి పేజీ తరువాయి)

ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ, పర్యాటకశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీడీసీ ఎండి ఆమ్రపాలి కాటతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ భవాని ఐల్యాండ్ కి వచ్చారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏపీటీడీసీ 50 ఏళ్ల లోగోను మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. ఏపీటీడీసీ ప్రస్థానాన్ని తెలిపేలా రూపొందించిన ఏవీని ఆసక్తిగా తిలకించారు. ఏపీటీడీసీ చైర్మన్, ఉన్నతాధికారులతో కలిసి గాల్లోకి బెలూన్స్ ఎగరవేశారు. అనంతరం 50 ఏళ్ళ పర్యాటకాభివృద్ధి సంస్థ విజయగాథను వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేసారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ 1976 ఫిబ్రవరి 18న పరిమిత సేవలతో ఏర్పాటైన ఏపీటీడీసీకి అంచెలంచెలుగా అభివృద్ధి చెంది నేటికి 50 ఏళ్లు పూర్తి చేసుకొని స్వర్ణోత్సవ సంబురాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో నిరాదరణకు గురైన పర్యాటక రంగాన్ని కూటమి ప్రభుత్వం పట్టాలెక్కిచ్చిందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. కేవలం 18 నెలల కాలంలోనే 117 ప్రఖ్యాత సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకొని రూ.20,088 కోట్ల పర్యాటక పెట్టుబడులు ఆకర్షించామని , 1,22,637 ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమం చేశామన్నారు. ప్రస్తుతం రూ. 6681 కోట్ల విలువైన పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. టెంపుల్ టూరిజం, ఎకో, అడ్వెంచర్, హెరిటేజ్, వెల్నెస్, మెడికల్, కల్చర్, ఫిల్మ్, క్రూయిస్ తదితర విభిన్న పర్యాటక ప్రక్రియలను చేపట్టడంతో పాటు మ్ స్టే, టెంట్ సిటీస్, క్యారవాన్, హౌస్ బోట్స్, నిత్యం ఈవెంట్స్, ఫెస్టివల్స్, జాతీయ, అంతర్జాతీయ రోడ్ షోలు, సదస్సులు తదితర వినూత్న కార్యక్రమాలతో పర్యాటకశాఖ ముందుకు సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో పర్యాటక రంగానికి పారిశ్రామిక దా కల్పన, నూతన పర్యాటక పాలసీ 2024-29 విడుదల, ఇన్వెస్టర్లకు ఆకర్షణీయమైన రాయితీలు కల్పించడం వంటి అంశాలతో ప్రస్తుతం పర్యాటక రంగానికి స్వర్ణ యుగం నడుస్తుందన్నారు.



ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే తమ లక్ష్యమన్నారు. భవిష్యత్తులో ఒకే ఒక ఇజం ఉంటుంది అదే టూరిజం అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ నినదించారు. ఆర్థికాభివృద్ధి, ఉపాధి కల్పన, సాంస్కృతిక మార్పిడి లక్ష్యంగా ముందుకు వెళ్తాన్నామన్నారు..

**ఐదు దశాబ్దాల అద్భుత ప్రస్థానం:** 1976లో కేవలం రూ. 13 లక్షల మూలధనంతో ప్రారంభమైన ఏపీటీడీసీని నేడు రూ. 20,000 కోట్ల పెట్టుబడులకు బాటలు వేశామని మంత్రి దుర్గేష్ అన్నారు. నేడు దేశంలోనే అత్యధికంగా పర్యాటకులు సందర్శించే రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌ను 4వ స్థానంలో నిలిపామన్నారు.. ఏ ప్రైవేట్ సంస్థ సాహసించని సమయంలో శ్రీశైలం, అరకు, గండికోట వంటి మారుమూల ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, పర్యాటక మార్కెట్‌ను సృష్టించిన ఘనత ఏపీటిడిసీదే అని మంత్రి దుర్గేష్ కొనియాడారు.

**కేంద్ర ప్రభుత్వ భారీ సహకారం:** రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా పర్యాటక రంగానికి కేంద్రం నుండి రూ. 428 కోట్ల భారీ గ్రాంట్ లభించిందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. తద్వారా 8 పర్యాటక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామన్నారు. అందులో భాగంగా రూ. 97.52 కోట్లతో సూర్యలంక బీచ్, రూ. 94.44 కోట్లతో అఖండ గోదావరి పునరుద్ధరణ, రూ. 77.91 కోట్లతో గండికోట గార్జ్ ఎక్స్‌పీరియన్స్, రూ. 54.04 కోట్ల ప్రసాద్ స్కీం నిధులతో సింహాచలం అభివృద్ధి, రూ. 79.83 కోట్లతో బొర్రా గుహలు, అ బిలం, నాగార్జున సాగర్ లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టులన్నీ జూలై 2026 నాటికి పూర్తి చేస్తామని మంత్రి దుర్గేష్ ప్రకటించారు.

**సంక్షోభంలోనూ వెనకడుగు వేయని సంస్థ:** కోవిడ్-19 వంటి విపత్కర పరిస్థితుల్లో పర్యాటక ఆదాయం సున్నా అయినప్పటికీ, ఏపీటీడీసీ ఉద్యోగులు ప్రాణాలకు తెగించి ఆసుపత్రులకు, క్వారంటైన్ సెంటర్లకు ఆహారం సరఫరా చేశారని మంత్రి దుర్గేష్ గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది త్యాగాలను స్మరిస్తూ సభలో 2 నిమిషాల మౌనం పాటించారు. మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**భవిష్యత్తు లక్ష్యాలు - స్వర్ణాంధ్ర 2047:** రూ. 20,088 కోట్ల విలువైన 117 ప్రాజెక్టుల ద్వారా 1.22 లక్షల ఉద్యోగాల కల్పనను ఏడాదిన్నర కాలంలోనే సాధించామన్నారు. 2025-26లో 4,597 క్లాసిఫైడ్ రూమ్స్ మంజూరు (ఇది దేశం మొత్తంలో మూడవ వంతు). సీ క్రూయిజ్, హెలీ-టూరిజం, కారవాన్ టూరిజం, అడ్వెంచర్ స్పోర్ట్స్ వంటి ఆధునిక పర్యాటక అనుభవాలను పర్యాటకులకు అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు.

**ఉద్యోగుల సంక్షేమం:** సగటున 30 ఏళ్ల సుదీర్ఘ కాలం సంస్థకు సేవలు అందిస్తున్న ఉద్యోగులే ఏపీటీడీసీకి నిజమైన బలమని మంత్రి దుర్గేష్ ప్రశంసించారు. ఉద్యోగుల జీతాల పెంపు, ఇన్సూరెన్స్ మరియు మెరుగైన పని వాతావరణం కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

ఏపీటీడీసీ ఒక సాధారణ సంస్థ కాదు, అదొక బలమైన కుటుంబం. గడచిన 50 ఏళ్లు ఒక స్వర్ణ అధ్యాయమైతే.. ఇకపై ప్రారంభం కాబోయేది వజ్ర అధ్యాయం. ఏపీని దేశంలోనే నంబర్ 1 పర్యాటక రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం.ః అని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు. సాధించాల్సింది చాలా ఉందన్నారు.

ఈ సందర్భంగా భవాని ద్వీపంలో ఏర్పాటు చేసిన సాంస్క ృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.. మంత్రి కందుల దుర్గేష్ ఆద్యంతం ఉత్సాహంగా గడిపారు. ప్రతిభ కనబరిచిన చిన్నారులను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు.

ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ..గడిచిన 50 ఏళ్లలో ఏం సాధించాం, రాబోయే రోజుల్లో ఏం చేస్తాం అనే విషయాలను బేరీజు వేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వంలో పర్యాటక విధ్వంసం జరిగింది అని విమర్శించారు.. పర్యాటక శాఖకు అత్యధిక రెవెన్యూ ఇచ్చే హరితా రిసార్ట్స్ స్థానంలో రుషికొండ ప్యాలెస్ నిర్మించడం దుర్మార్గం అన్నారు.. పర్యాటకుల ఆహ్లాదం కోసం ఈ రంగానికి సీఎం పెద్దపీట వేసారన్నారు. సీఎం అన్నట్లుగా భవిష్యత్ అంతా టూరిజందే అన్నారు. నాటి ఎండీ ఆంజనేయ రెడ్డి లా పనిచేయాలని పలువురు సూచిస్తున్నారంటే ఆయన పనితీరు ను పుణికిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏ రంగం లో ఉన్నా మనదైన మార్క్ చూపించాలన్నారు. గతంలో తాను బోర్డు మెంబెర్ గా ఉండి మా సొంత నియోజక వర్గం అయిన కందుకూరుకు ఒక కాలేజీ సాధించడం సంతృప్తిన్నిచ్చిందన్నారు. పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ మాట్లాడుతూ ఏపీటీడీసీ 50 ఏళ్ళ ప్రస్థానం పూర్తి చేసుకోవడం గొప్ప విషయం అన్నారు.. ప్రతి ఏటా ఈ కార్పొరేషన్ మరింత బలంగా మారుతోందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పర్యాటక శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. రాబోయే పదేళ్లలో 1000-2000 కోట్ల టర్నోవర్ సాధించే సంస్థగా రూపాంతరం చెందాలని సీఎం సూచించారన్నారు. టూరిజం తమకు తొలి ప్రాధాన్యత అన్నారు. ఉద్యోగులు మరింత కష్టపడి సంస్థ పురోగతిలో భాగస్వామ్యం కావాలన్నారు. ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట మాట్లాడుతూ ఎన్నో వినూత్న ఆవిష్కరణలకు ఏపీటీడీసీ వేదిక అయిందన్నారు.. ఏపీటీడీసీని మార్కెట్ క్రియేటర్ గా అభివర్ణించారు.. రాష్ట్రవ్యాప్తంగా ప్రాచుర్యంలో లేని ప్రాంతాలకు ప్రాచుర్యం కల్పించిన ఘనత ఏపీటీడీసీ ది అన్నారు. ప్రైవేట్ వాళ్ళు పెట్టుబడి పెట్టలేని ప్రాంతాల్లో ఏపీటీడీసీ హరిత రిసార్ట్స్ పెట్టిందని గుర్తు చేశారు. ఏపీటీడీసీ ఉద్యోగులు రియల్ హీరోస్ అని కొనియాడారు. ప్రస్తుతం పీపీపీ విధానంలో ముందుకు వెళు _న్నామన్నారు. 2040 నాటికీ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ ఉన్నతాధికారులు, ఏపీటీడీసీ ఎండీ, రిటైర్డ్ ఉద్యోగులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఆపన్నహస్తమే జీవితానికి ఆశాకిరణం

### దివ్యాంగుని సంకల్పానికి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ భరోసా!

**విజయవాడ, ఫిబ్రవరి 26 (జర్నలిస్ట్ ఫైల్)**

ప్రతికూల పరిస్థితులు మనిషిని వెనక్కి నెట్టవచ్చు! కానీ, ధైర్యం, పట్టుదల ఉంటే అదే పరిస్థితులు విజయానికి పునాది కావచ్చు అనే మాటకు ప్రత్యక్ష నిదర్శనం విజయవాడ బోస్‌నగర్ కండ్రికకు చెందిన ఎం. మల్లికార్జున నాయుడుస్వామి. దివ్యాంగుడైనప్పటికీ జీవితంపై నమ్మకం కోల్పోకుండా స్వయం ఉపాధి మార్గాన్ని ఎంచుకున్నారు. చిన్న స్టీల్ దుకాణం ప్రారంభించి, కష్టపడి పనిచేస్తూ బతుకు బండిని లాగిస్తున్నారు. ప్రతిరోజు తన శారీరక ఇబ్బందులను జయిస్తూ కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఆత్మగౌరవంతో జీవించాలనే ఆయన తపన చుట్టుపక్కల వారికి స్ఫూర్తిగా నిలుస్తోంది. తన వ్యాపారాన్ని మరింత విస్తరించి, స్థిరమైన ఆదాయ వనరుగా మార్చుకోవాలనే లక్ష్యంతో రూ. 5 లక్షల రుణం మంజూరు చేయాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశను కలిసి వినతి పత్రం అందజేశారు. గతంలో తీసుకున్న ముద్రా రుణాన్ని పూర్తిగా చెల్లించానని, ప్రస్తుతం ఎలాంటి బకాయిలు లేవని వివరించారు. బ్యాంకు రుణం అందితే తన దుకాణాన్ని అభివృద్ధి చేసి మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పించగలనని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్పందించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. మల్లికార్జున నాయుడు చూపిస్తున్న ఆత్మవిశ్వాసం, స్వయం ఉపాధి పట్ల ఉన్న నిబద్ధతను అభినందించారు. "జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలనే మీ సంకల్పం అభినందనీయం. అవసరమైన విధంగా చేయూత అందించేలా చర్యలు తీసుకుంటాం" అని భరోసా ఇచ్చారు. సమాజంలో అవకాశాల కోసం ఎదురు చూడకుండా, ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలనే సందేశాన్ని మల్లికార్జున నాయుడుస్వామి జీవితం ఇస్తోంది. ఆపన్నహస్తం అందితే ఆయన కలలు కచ్చితంగా నిజమవుతాయనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

## సూర్యఘర్‌తో సేవ్ ఎనర్జీ.. సేవ్ మనీ

### పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, ఫిబ్రవరి 26 (జర్నలిస్ట్ ఫైల్)**

ఇంధనాన్ని వృథా చేస్తే డబ్బును వృథా చేసినట్లేనని.. ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తెరిగి సేవ్ ఎనర్జీ – సేవ్ మనీ నినాదాన్ని సరైన విధంగా అర్థం చేసుకుంటూ ఇంధన పొదుపును పాటించాలని, అదేవిధంగా పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. పీఎం సూర్యఘర్ ద్వారా రాయితీతో ఏర్పాటుచేసుకున్న సౌర విద్యుదుత్పత్తి వ్యవస్థ ద్వారా వినియోగించుకోగా అదనంగా ఉత్పత్తి చేసిన విద్యుత్‌కు ప్రభుత్వం నుంచి తిరిగి డబ్బు పొందేందుకు వీలుందన్నారు. ఇంధన పొదుపును ప్రతిఒక్కరూ తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని.. సౌర, పవన తదితర పునరుత్పాదక ఇంధన వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఆరోగ్యకర పర్యావరణాన్ని భావితరాలకు బహుమతిగా అందించడం ప్రతిఒక్కరి బాధ్యత అని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

## జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాల కోసం మార్చి 4న 'ఛలో విజయవాడ'

### ప్రతి జర్నలిస్టు పాల్గొని జయప్రదం చేయాలి



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 26 (జర్నలిస్ట్ ఫైల్)**

అర్హులైన జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో మార్చి 4న 'ఛలో విజయవాడ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏపిడబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. వెంకట్రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు ప్రకటించారు. బుధవారం ఇబ్రహీంపట్నంలోని ప్రజా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏపిడబ్ల్యూజేఎఫ్ డైరీని సంఘ సభ్యులతో కలిసి నాయకులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టుల గృహ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఏళ్ల తరబడి జర్నలిస్టులుగా సేవలందిస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఇల్లు, ఇళ్ల స్థలాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు హామీలు ఇస్తున్నప్పటికీ వాటి అమలులో నిర్లక్ష్యం చూపుతున్నాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి జర్నలిస్టుకు మూడు సెంట్ల ఇళ్ల స్థలం కేటాయించడంతో పాటు గృహ నిర్మాణానికి సహాయం అందించాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారా నికి ప్రత్యేక మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, వృద్ధాప్యంలో ఉన్న జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బి. నాథన్ మాట్లా డుతూ మార్చి 4న జరిగే 'ఛలో విజయవాడ' కార్యక్ర మంలో మైలవ రం నియోజకవర్గం నుంచి అధిక సంఖ్య లో జర్నలి స్టులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎన్టీఆర్ జిల్లా జాయింట్ సెక్రటరీ మెరుగుమాల రాఘ వులు, మైలవరం నియోజ కవర్గం అధ్యక్షుడు సల్మాన్, కార్యదర్శి వి. సురేష్, ప్రజా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అడపా శివ, కార్యదర్శి చల్లా రవీంద్ర, ఏపిడబ్ల్యూజేఎఫ్ మైలవరం నాయకులు అవుట్ బాబు, టంగుటూరి శ్రీను, దాసి ప్రతాప్, ఎస్. నాగరాజు, గుంజ నాగరాజు, పి. నరేష్, మేకల భాను, ఎం. రమేష్, వేముల నాగరాజు, వంశీ, బొమ్ము గోపి, అష్రఫ్, జి. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ వర్గీకరణ డిమాండ్‌తో యానాదుల మోకాళ్లపై ఆందోళన

- మూడో రోజుకు చేరిన రిలే దీక్షలు
- 27న 'చలో అమరావతి' కార్యక్రమానికి పిలుపు





**విజయవాడ, ఫిబ్రవరి 26 (జర్నలిస్ట్ ఫైల్)**

ఎస్టీ వర్గీకరణ మరియు యానాదుల ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద యానాదులు చేపట్టిన రిలే దీక్షలు మూడో రోజుకు చేరాయి. బుధవారం మోకాళ్లపై నిలబడి వినూత్నంగా నిరసన తెలిపారు. మూడో రోజు ధర్నా దీక్షలో ప్రకాశం జిల్లా యానాదులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కేసీ పెంచలయ్య యానాది మాట్లాడుతూ, మూడు రోజులుగా దీక్షలు కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎస్టీ వర్గీకరణ, ప్రత్యేక కార్పొరేషన్ అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే ఈ నెల 27న 'చలో అమరావతి' కార్యక్రమాన్ని నిర్వహించి ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాపట్ల బ్రాహ్మయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పుత్తూరు శ్రీనివాసరావు, ఒంగోలు జిల్లా అధ్యక్షులు కొమరగిరి మాల్యాద్రి, మహిళా నాయకులు చెంబేటి ఉష, జున్ను కళ్యాణి, చిల్లకూరు శశిరేఖ, కృష్ణవేణి, మల్లవరపు సీత, రాపూరు రమణమ్మ, రాపూరు రాజు, తుపాకుల ఉమామహేశ్వరరావు, యానాది సమాఖ్య నాయకులు బాపట్ల నాగేశ్వరరావు, హెల్పింగ్ హాండ్స్ నాయకులు తలపల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా ఇంటర్ పరీక్షలు

- పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, ఫిబ్రవరి 26 (జర్నలిస్ట్ ఫైల్)**

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈ నెల 23వ తేదీన ప్రారంభమై జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయి. పరీక్షల మొదటి రోజు నుంచే విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకుని, ఉత్సాహంగా పరీక్షలు రాస్తున్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టడంతో పాటు, అవసరమైన మౌలిక వసతులు సమకూర్చినట్లు అధికారులు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం నగరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, నిబంధనల మేరకు జరుగుతున్నాయా అనే అంశాలను స్వయంగా పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, సరైన విధంగా హాజరు నమోదు, ఇన్విజిలేటర్ల విధుల నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా సమీక్షించారు. పరీక్షా హాళ్లలో విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్ష రాయడానికి తగిన డెస్కులు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీటి సదుపాయం, ఫస్ట్ ఎయిడ్ వంటి ఏర్పాట్లు ఉన్నాయా అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగుతోంది. ప్రశ్నపత్రాల రవాణా, భద్రపరచడం వంటి అంశాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. విద్యార్థులకు తాగునీరు, విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, ప్రథమ చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉంచి నట్లు అధికారులు వెల్లడించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ఇదే క్రమశిక్షణతో, పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా 36,928 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 39,980 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 76,908 మంది విద్యార్థులకు 98 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గం. నుంచి మధ్యాహ్నం 12 గం. వరకు పరీక్షలు జరుగుతున్నాయి. జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి బి.ప్రభాకరరావు పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తూ సజావుగా జరిగేలా చూస్తున్నారు.

## చదువుల్లో రాణించే విద్యార్థులంటే మక్కువ

- మంత్రి కొలుసు పార్థసారథి
- శాసనసభను దర్శించిన ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు
- పోలవరం సందర్శనకు హామీ ఇచ్చిన మంత్రి



**ఆగిరిపల్లి, ఫిబ్రవరి 26 (జర్నలిస్ట్ ఫైల్)**

విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడంలో ముందుండే రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. చదువుల్లో రాణించే విద్యార్థులకు రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రోత్సాహకాలు అందిస్తున్న మంత్రి, విద్యార్థి దశలోనే శాసనసభ పనితీరును తెలుసుకునే అవకాశాన్ని కల్పించారు ఆగిరిపల్లిలోని ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ / మెషిన్ లెర్నింగ్ విభాగం విద్యార్థులు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ఎలా పనిచేస్తుందో స్వయంగా తెలుసుకునే అవకాశం లభించడం పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మంత్రి కొలుసు పార్థసారథిని కలిసి ఆత్మీయంగా ముచ్చటించారు. సాంకేతిక విద్యతో పాటు పాలన వ్యవహారాలపై అవగాహన పెంచుకోవాలని మంత్రి వారికి సూచించారు. విద్యార్థుల ప్రతిభను బట్టి వివిధ వర్గాలకు రూ.1 లక్ష, రూ.75 వేల, రూ.50 వేల, రూ.25 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. ఐఐటీ వంటి ప్రతిష్టాత్మక పరీక్షల్లో ర్యాంకులు సాధించిన వారికి విమాన టిక్కెట్లు కూడా అందిస్తున్నట్టు పేర్కొన్నారు. చిట్‌చాట్ సందర్భంగా విద్యార్థులు పోలవరం ప్రాజెక్టును సందర్శించే అవకాశం కల్పించాలని కోరగా, వారి ఆసక్తిని అభినందించిన మంత్రి పోలవరం సందర్శనను ఏర్పాటు చేస్తానని, దానికి సంబంధించిన ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చారు. శాసనసభ సందర్శన తమ జీవితంలో మరపురాని అనుభవంగా నిలిచిపోతుందని విద్యార్థులు తెలిపారు. మంత్రి వారితో గడిపిన తీరు, ఆప్యాయంగా పలకరించిన విధానం తమకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఇంతటి విలువైన అనుభూతిని కల్పించినందుకు మంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు.



## రాయనపాడులో శ్రీ సోమేశ్వర స్వామి వారి శివ మందిరంలో విగ్రహా ప్రతిష్ట హోత్సవం

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్

**రాయనపాడు, ఫిబ్రవరి 26 (జర్నలిస్ట్ ఫైల్)**

రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ భగవంతుడి కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ప్రసరించాలని ఎంపీ కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. విజయవాడ రూరల్ మండలం రాయనపాడు గ్రామంలో చెరువు వద్ద నిర్మించిన శ్రీ సోమేశ్వర స్వామి వారి శివాలయంలో బుధవారం నిర్వహించిన శివలింగం, నందీశ్వరుడు, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, అర్చకులు వేదమంత్రాల నడుమ ఆలయ మర్యాదలతో ఎంపీ కేశినేని శివనాథ్‌కు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన స్వామివారిని దర్శించుకుని రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ నిర్మాణానికి కృషి చేసిన గ్రామ పెద్దలు, దాతలను అభినందించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సానుకూల భావాలను పెంపొందిస్తాయని, గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాలు భక్తి, ఐక్యతకు ప్రతీకలని ఎంపీ పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయనపాడు సర్పంచ్ కాటంనేని పూర్ణ, రాయనపాడు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ శీలం నేని సాంబశివరావు ఎన్టీఆర్ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షుడు గూడపాటి పద్మ శేఖర్, జనసేన మైలవరం ఇన్చార్జ్ అక్కల గాంధీ, గొల్లపూడి గ్రామ టిడిపి ప్రెసిడెంట్ నూతలపాటి నారద లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## ఏఐ ఫైలింగ్ పై వర్క్ షాప్ నిర్వహణ

**కాకినాడ, ఫిబ్రవరి 26 (జర్నలిస్ట్ ఫైల్)**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని సమర్థవంతంగా ఉపయోగించుకుని ఫైలింగ్ నిర్వహణ పద్ధతులను మెరుగు పరచడం వంటి అంశాలపై బుధవారం కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధిపతులు, సిబ్బందికి వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కు జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జేసీ అపూర్వ భరత్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోజువారి ప్రభుత్వ కార్యకలాపాల్లో ఏఐ టెక్నాలజీని భాగం చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలు చర్చించారు. వర్క్ షాప్‌లో భాగంగా ఏఐ టూల్స్ ని ఎలా ఉపయోగించి మానవ తప్పులను తగ్గించు కోవాలి, కార్యాలయ పనితీరును మెరుగుపరచుకోవడాని అనుసరిం చాల్సిన విధానాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక సూచనలు చేశారు. కలెక్టరేట్ లో పత్రాల నిర్వహణకు భవిష్యత్తులో సరైన మార్గదర్శకాలు, సూచనలు తెలియజే యాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వర్క్ షాప్ లో సీపీవో పీ.త్రినాథ్, కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు వివిధ విభాగాల అధిపతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా ఇంటర్మీడియట్ పరీక్షలు

**మైలవరం, ఫిబ్రవరి 26 (జర్నలిస్ట్ ఫైల్)**

స్థానిక వివిఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. బుధవారం జరిగిన ఇంగ్లీష్ పరీక్షకు 322 మంది అభ్యర్థులకు గాను 311 మంది హాజరు కాగా 11 మంది గైర్ హాజరైనట్లు ఎగ్జామ్స్ సెంటర్ ( సిఎస్ ) ముఖ్య కార్యనిర్వాహణాధికారి రాధాకృష్ణ తెలియజేశారు.

# గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



○ **పోస్టర్లను విడుదల చేసిన కలెక్టర్**

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పోస్టర్ ను విడుదల చేశారు. 5వ తరగతిలో ప్రవేశానికి మరియు 6,7, 8 తరగతలలో మిగిలి ఉన్న సీట్లలో ప్రవేశానికి, ఇంటర్మీడియట్, డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానిస్తుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. మార్చి 31 వరకు ఆన్లైన్ లో దరఖాస్తులు చేయవచ్చని, ఏప్రిల్ 24న రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ప్రవేశ పరీక్షల కన్వీనర్, గుంటూరు ఏపి ఆర్.జె.సి (ఉర్దూ బాలురు) కళాశాల ప్రిన్సిపాల్ పి. సాంబశివరావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గురుకుల విద్యాలయ సంస్థ సొసైటి ఆధ్వర్యములో గల పాఠశాలలు, జూనియర్ డిగ్రీ కళాశాలల్లో 2026 -27 విద్యా సంవత్సరానికి ప్రవేశ ప్రక్రియ ప్రారంభం అయిందన్నారు. ప్రామాణిక విద్య, వసతి సౌకర్యాలు కలిగిన ఈ విద్యా సంస్థల్లో ముస్లిమ్ మైనారిటీ విద్యార్థులు, ఎస్.సి, ఎస్.టి, బిసి – బి, బిసి – సి విద్యార్థులు అర్హులన్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఏపి ఆర్.జె.సి సెట్ డి.సి సెట్ 2026 పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 18 నుండి మార్చి 31 వరకు దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. 2025 -26 సంవత్సరంలో 10వ తరగతి మార్చి నెలలో జరిగిన పరీక్షలలో పాస్ అయిన విద్యార్థులు మాత్రమే అర్హులని స్పష్టం చేశారు. గుంటూరు ఏపి ఆర్.జె.సి (ఉర్దూ బాలురు) కళాశాలలో ఎం.పి.సి, బైపిసి గ్రూపులలో 40 సీట్లు చొప్పున, సి.ఇ.సిలో 35 సీట్లు ఉన్నాయని తెలిపారు. ముస్లిం మైనారిటీ విద్యార్థులు కూడ ప్రవేశ పరీక్షద్వార మాత్రమే కళాశాలలో చేరుటకు అర్హులని తెలిపారు. గురుకుల విద్యా సంస్థలలో నీట్, జె.ఇ.ఇ వంటి జాతీయ స్థాయి పోటీలకు మంచి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, గురుకులం అధ్యాపకులు పాల్గొన్నారు.

# డ్రైన్ ఆక్రమణలు, అనధికారక బ్యానర్లు తొలగింపుపై ప్రత్యేక డ్రైవ్



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :**గుంటూరు నగరంలో రోడ్, డ్రైన్ ఆక్రమణలు, అనధికార బ్యానర్ల తొలగింపుపై స్పెషల్ డ్రైవ్..గుంటూరు నగరంలో శంకర్ విలాస్ ఆర్ఓబి పనులు, ఇంటర్మీడియట్ పరీక్షల దృష్ట్యా ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ప్రజా సౌకర్యార్ధం ప్రధాన రోడ్లపై, డ్రైన్ ఆక్రమణల తొలగింపు చేపట్టామని, ఆక్రమణదారులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేకుంటే తొలగింపులో జరిగే నష్టానికి వారే భాధ్యత వహించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. గురువారం కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులు నగరంలోని అమరావతి రోడ్, జిటి రోడ్ ల్లోని పలు ప్రాంతాల్లో 47 ఆక్రమణల తొలగించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ త్వరలో శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణ పనులు, ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న నేపధ్యం, వివిధ ప్రజా సంఘాలు, ప్రజల నుద్దియా అందిన ఫిర్యాదుల మేరకు ప్రధాన రోడ్లు, డ్రైన్ల మీద ఆక్రమణల తొలగింపు చేపట్టామనంరు. ట్రాఫిక్ సమస్యలు ఎదురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉన్నందున ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, తొలగించుకోని వాటిని నగరపాలక సంస్థ అక్రమ ఆక్రమణల నిర్మూలన దళం తొలగిస్తుందన్నారు. ఆక్రమణల తొలగింపు నిరంతర ప్రక్రియగా చేపట్టాలని, తొలగించిన వాటి వివరాలను రోజువారీ నివేదిక ఇవ్వాలని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టం చేశామన్నారు. ప్రజా సౌకర్యార్ధం ఆక్రమణదారులు నగరపాలక సంస్థకు సహకరించి, ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కోరారు.

అలాగే నగరంలో విచ్చలవిడిగా డివైడర్లు, రోడ్లపై, విద్యుత్ స్థంబాలకు ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేస్తున్నారని, అటువంటి వారిపై అపరాధ రుసుంలు విధించనున్నామన్నారు. అనధికారిక బ్యానర్లు ప్రింట్ చేసే ప్రింటింగ్ ప్రెస్ లపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం వారు నగరంలో అనధికారిక ఫ్లెక్సీలను తొలగించి, భాధ్యులను గుర్తించాలని ఆదేశించారు.

# మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే పుట్ట పరామర్శ



**బ్రహ్మంగారిమఠం( జర్నలిస్ట్ ఫైల్):**ఇటీవల నీటి కాలువలో పడి మృతి చెందిన ముడమాలరాజ కాలనీ కి చెందిన సతీష్ మరియు గుండాపురంరాజ కాలనీ కి చెందిన ఓబులేసు కుటుంబాలను గురువారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ . ఈ సందర్భంగా వారి ఇరువురు కుటుంబాలకు చెరో 50,000/– రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించటం జరిగింది. అలాగే వీరి ఇద్దరి మరణాల మీద వారి కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేయగా, వెంటనే జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌తో ఫోన్ లో మాట్లాడి, దర్యాప్తు నిష్పక్షపాతంగా, త్వరగతిన పూర్తి చెయ్యాలని ఆదేశించటం జరిగింది. అలాగే బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినారు.

# మార్చి 1న భారత ప్రధాన న్యాయమూర్తి రాక

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** భారత సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి మార్చి 1వ తేదీన జిల్లాకు రానున్నారు. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య జె. శ్యామల రావు గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అమరావతిలో మార్చి 1వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు ఏపి జ్యుడిషియల్ అకాడమీ భవనానికి, ఎపి హైకోర్టు అతిథి గృహ భవనానికి శంకుస్థాపన., హై కోర్టు న్యాయమూర్తుల రెసిడెన్షియల్ ఎంక్లెవ్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

○ **గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో రూ.39,96,998/- విలువైన చెక్కులు పంపిణీ**



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :**గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో 36 మంది బాధితులకు మొత్తం రూ. 39,96,998/– విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే గళ్ళా మాధవి గురువారం పంపిణీ చేశారు. వివిధ రకాల వ్యాధులతో బాధపడుతూ వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ...× కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని, అవసరంలో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం తోడుగా నిలుస్తుందన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్‌ను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

**చెక్కులు అందుకున్న లబ్ధిదారులు**

షేక్ నిలోఫర్ – రూ. 32,786/–,నూర్ భాషా సైదా బీ – రూ. 46,295/–,గూడూరి అరుణ – రూ. 31,295/–,షేక్ సాబిరా – రూ. 33,795/– ,బొడ్డుపల్లి లింగయ్య – రూ. 52,362/–,కోటపాటి వెంకటేశ్వర్లు – రూ. 55,912/–,బచ్చు మంజుల – రూ. 36,434/–,షేక్ హసీనా – రూ. 64,032/– ,దొడ్డిపట్ల లక్ష్మీ దుర్గా – రూ. 20,000/–,రవి వంకాయలపాటి – రూ. 41,530/–,చాగంరెడ్డి శరత్ రెడ్డి – రూ. 20,000/–,షేక్ రఫీ – రూ. 56,000/–,దేవరపల్లి నాగేంద్రం – రూ. 1,08,923/–,షేక్ నజీరా – రూ. 20,000/– ,గుదే యోగి బాబు – రూ. 31,201/–,ధనవత్ లలితా – రూ. 75,918/–,చల్లా వెంకట లక్ష్మి – రూ. 41,112/– ,కామరాజు గద్ద పూర్ణిమ – రూ. 66,441/–,పుట్ట మధుసుల ఉదయ్ కిరణ్ – రూ. 1,52,972/– ,లక్ష్మిశెట్టి నాగ సుధా – రూ. 42,362/–,జటావత్తు వజ్రుంబి – రూ. 40,658/–,ముత్తుకూరు యశ్వంత్ వేణుగోపాల్ – రూ. 52,000/–,షేక్ ఫాతిమా బేగం – రూ. 1,90,245/–,కనుమర్లపూడి పవన్ కుమార్ – రూ. 1,51,372/–,బోలెద్దు అంజమ్మ – రూ. 54,336/–,దొప్పలపూడి బాబు – రూ. 2,40,925/–,కంద దేవి – రూ. 2,00,240/–,కోలా లక్ష్మీ తాయారమ్మ – రూ. 30,795/–,పులిపాకా రాణి – రూ. 8,00,000/–,

టీ. అనిల్ కుమార్ – రూ. 3,00,000/– .తఇప్పటివరకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 464 మందికి రూ. 6,69,59,817/– కోట్ల ఆర్థిక సాయం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందజేయబడింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ సొంత నిధులతో స్మశానాల అభివృద్ధి

○ **ఆత్మకూరులో నాలుగు స్మశాన వాటికల అభివృద్ధి పనులు ప్రారంభం**



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్ర, ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో కాపు, పద్మశాలి, రెడ్డి, గౌడ స్మశాన వాటికలలో అత్యాధునికంగా అభివృద్ధి చేయించిన పనులను టీడీపీ నాయకులు గురువారం పున:ప్రారంభించారు. నాలుగు స్మశాన వాటికలలో శివుని విగ్రహం, షెల్టర్, స్మశానం లోపల వరకు సీసీ రోడ్డు, నీటి సదుపాయం, సేద తీరడానికి సిమెంట్ బల్లలు, లైటింగ్, గోడలకు రంగులు, ప్రహరీ గోడకు గేట్లు, మరుగుదొడ్లు, రెండు దహన వాటికలను అన్ని హంగులతో నిర్మించారు. గ్రామంలో కాపు, పద్మశాలి, రెడ్డి, గౌడ స్మశాన వాటికలను అభివృద్ధి చేయించినందుకు గ్రామ ప్రజలు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. చొరవ తీసుకొని సొంతనిధులు సమకూర్చిన మంత్రి నారా లోకేష్ ను ప్రతి ఒక్కరూ ప్రశంసించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ వైకుంఠ ధామం ప్రతి మనిషి జీవితంలో గౌరవప్రదమైన చివరి మజిలీ. అలాంటి పవిత్ర స్థలంలో మౌలిక వసతుల కొరత ఉండకూడదన్న ఉద్దేశ్యంతో స్మశాన వాటికలలో అవసరమైన అన్ని వసతులు కల్పించడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని సామాజికవర్గాల వారు గౌరవంగా అంతిమ సంస్కారాలు నిర్వహించుకోవాలన్న ఉద్దేశ్యంతో మంత్రి నారా లోకేష్ స్మశాన వాటికలను అద్భుతంగా అభివృద్ధి చేయిస్తున్నారని చెప్పారు. గతంలో కంటే భిన్నంగా స్మశాన వాటికలను నిర్మించడం జరుగుతుందన్నారు. గతంలో ఎవరూ స్మశాన వాటికలను పట్టించుకోలేదన్నారు. మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న స్మశాన వాటికలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాటి వెంకట్రావు, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు కట్టా కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, మండల పార్టీ ఉపాధ్యక్షులు కొమ్మా సుకుమార్, ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ళ చిరంజీవి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, శివాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ భావన రుషి, వేణుగోపాలస్వామి గుడి చైర్మన్ మోతుకూరి రవి, జానమాణిక్యరావు, తదితరులు పాల్గొన్నారు.

# తప్పులు లేని మ్యుటేషన్ చేయడమే లక్ష్యం : జిల్లా కలెక్టర్ తమీమ్



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** : తప్పులు లేని మ్యుటేషన్ చేయడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. రెవెన్యూ అధికారుల సమావేశం గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మ్యుటేషన్ ఒకటికి రెండు సార్లు పరిశీలించి చేయాలని ఆదేశించారు. అదే సమయంలో నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మ్యుటేషన్ అనే అంశం రెవెన్యూ శాఖకు ప్రాథమిక విధి అన్నారు. ఎటువంటి తప్పులు దొర్లినా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ జరుగుతోందని, ప్రజల్లో సానుకూల దృక్పథం రావాలని చెప్పారు. పట్టాదారు పాసు పుస్తకాలలో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలని అన్నారు. ప్రజల సానుకూల దృక్పథం కనీసం 80 శాతం వరకు పెరగాలని స్పష్టం చేశారు. ప్రజలతో అధికారులు, సిబ్బంది ప్రవర్తించే తీరు కూడా ప్రభావితం చేస్తుందని గమనించాలని అన్నారు. అధికారులు కష్టపడుతున్నారని, అదే సమయంలో సిబ్బంది ప్రవర్తన పట్ల పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. విధులు నిర్వహణ పట్ల అలసత్వం వద్దని స్పష్టం చేశారు. అలసత్వాన్ని గమనిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో రీ సర్వే సమయంలో చేపడుతున్న ప్రక్రియను డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. 9 (2) నోటీస్ జారీ చేయాలని, పిర్యాదులపై విధిగా స్పీకింగ్ ఆర్డర్ ఇవ్వాలని ఆదేశించారు. రీ సర్వే జరగని మండలాల నుండి రీ సర్వే జరుగుతున్న మండలాలకు సర్వేయర్ లను డిప్యుటేషన్ వేయాలని సూచించారు. కోర్టు కేసులు ఉంటే తక్షణం స్పందించాలని, కేసు పూర్వాపరాలు పూర్తిగా అధ్యయనం చేయాలని, పూర్తి ఆధారాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలు నిర్దేశిత సమయంలోనే పరిష్కరించాలన్నారు.

జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ 8 వేల పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. పుస్తకాలు ముద్రణలో ఉన్నాయని, పంపిణీకి సిద్ధం చేయాలని అన్నారు. 35 గ్రామాల్లో నాలుగవ దశ రీ సర్వే జరుగుతోందని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు, లక్ష్మి కుమారి, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# గుంటూరు కేంద్రీయ విద్యాలయలో కాంట్రాక్టు పద్దతిలో ఉద్యోగాలు

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు నల్లపాడు పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ నందు వివిధ సబ్జెక్టులకు సంబంధించి టీచర్ పోస్టులకు కాంట్రాక్టు పద్దతిలో 2026-27 విద్యా సంవత్సరానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బొంత శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28 న ప్రైమరీ టీచర్స్, బాలవాటిక, కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్, స్పోర్ట్స్ కోచ్, ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్, నర్సు, ఎడ్యుకేషనల్ కౌన్సిలర్, తెలుగు టీచర్స్ కు మార్చి 2 న పీజీటీ ఇంగ్లీష్, హిందీ, బయాలజీ, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్ మరియు టీజీటీ ఇంగ్లీష్, హిందీ, సంస్కృతం, సోషల్, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులకు అర్హత కలిగిన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ ప్రతులతో వాక్ ఇన్ ఇంటర్వ్యూ కు హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు. ఇతర వివరాలకు వెబ్సైట్ https://guntur.kvs.ac.in/ ను సందర్శించాలన్నారు.

# జనసేనను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యం

○ **ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు**

○ **కర్లపాలెంలో ఘనంగా ప్రారంభమైన జనసేన సభ్యత్వ నమోదు ఉత్సవాలు**

○ **ఫిబ్రవరి 26 నుండి మార్చి 10 వరకు కొనసాగనున్న సభ్యత్వ నమోదు**

○ **ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు**



**బాపట్ల జిల్లా (జర్నలిస్ట్ ఫైల్ ):**బాపట్ల జిల్లా కర్లపాలెం జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం చేసేందుకు పార్టీ పిలుపు మేరకు సభ్యత్వ నమోదు ఉత్సవాలను గురువారం బాపట్ల కర్లపాలెంలో అట్టహాసంగా ప్రారంభించారు. అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉంగుటూరు ఎమ్మెల్యే, జనసేన బాపట్ల జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు హాజరయ్యారు. కర్లపాలెం హైలాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు శిబిరాన్ని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ప్రారంభించారు. అంతకుముందు విన్నకోట సురేష్ జనసేన కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ ఎమ్మెల్యే కి పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలను నమ్మి, పార్టీ అభివృద్ధి కోసం పాటుపడే ప్రతి ఒక్కరికీ సభ్యత్వం అందించడమే ఈ ఉత్సవాల ముఖ్య ఉద్దేశ్యం. ఫిబ్రవరి 26 నుండి మార్చి 10 వరకు జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమం కొనసాగుతుంది. పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి యువత, మహిళలు పెద్ద ఎత్తున సభ్యత్వం తీసుకోవాలి. సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది అని పిలుపునిచ్చారు. బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు చేయడమే మా లక్ష్యం అన్నారు. గ్రామ గ్రామాన తిరుగుతూ జనసైనికులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు . గడప గడపకు జనసేన సిద్ధాంతాలను వివరించి, ప్రజలను భాగస్వాములను చేస్తాం అని తెలిపారు . ఎమ్మెల్యే సూచనల మేరకు మార్చి 10 లోపు లక్ష్యాలను చేరుకుంటాం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి, తూర్పు సత్రం చైర్మన్ గుంటుపల్లి తులసి కుమారి, కర్లపాలెం మండల జనసేన పార్టీ మండల అధ్యక్షులు, బాపట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్, గొట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల రూరల్ మండల అధ్యక్షుడు దాసరి ఏసుబాబు, కర్లపాలెం మండల జడ్పిటిసి అభ్యర్థి ఆకుల వెంకటనారాయణ, పులుగు నాగు బూసిరెడ్డి, నల్లమోతు వారి పాలెం నాయకులు గరిగంటి శ్రీనివాసరావు, సాయన రాంబాబు, చింతాయపాలెం నాయకులు పెదమల్లు గంగరాజు, తోట శివరామకృష్ణ, బాపట్ల టౌన్ నాయకులు కారుమూరి ఆంజి నేష్, పసుపులేటి మహేష్, కంచరపల్లి నరేంద్ర, కూచిపూడి దయా సింగ్, విజయ రావు నరేష్ జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుంటూరు తూర్పులో అభివృద్ధికి సహకరించండి



○ **పీఎంజేకేపై అమలు చేయండి**

○ **సద్భావన్ మండప్ నిర్మించండి**

○ **జిల్లా మైనార్టీ శాఖ అధికారితో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పీఎంజేవీకే కార్యక్రమం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మైనార్టీ వెల్ఫేర్ ఎండీకి ఎమ్మెల్యే నసీర్ సూచించారు. గురువారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయానికి ఎమ్మెల్యే నసీర్ ను మైనార్టీ వెల్ఫేర్ జిల్లా సంక్షేమ శాఖ అధికారి పార్థసారథి కలిశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి జన వికాస్ కార్యక్రమం ద్వారా చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని చౌత్రా సెంటర్ లో పాల ఆస్పత్రి వద్ద కమ్యూనిటీ హాలు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నసీర్ సూచించారు . మహిళల ఉపాధి శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఆనంద పేటలో శ్మశాన వాటిక అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతోపాటు సద్భావన్ మండప్ నిర్మాణం ద్వారా లైబ్రరీ, స్కిల్ కమ్యూనికేషన్ సెంటర్, షాదీఖాన వంటి సౌకర్యాలు తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం అందించాలన్నారు. వీటికి సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని ఎమ్మెల్యే నసీర్ సూచించారు. మైనారిటీల సంక్షేమం, ఆర్థిక ప్రగతికి ప్రత్యేక కార్యాచరణ ద్వారా ముందుకు వెళుతున్నామని, దీనికి అధికారులు తమ వంతు బాధ్యత తీసుకోవాలని చెప్పారు.

# నూతన ఎస్ఐకు సత్కారం



**కాకుమాను, (జర్నలిస్ట్ ఫైల్ ):**కాకుమాను పోలీస్ స్టేషన్ నందు నూతన ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ హరికృష్ణ ను బీజేపీ మైనారిటీ మోర్చా ఆంధ్ర కోస్టల్ జోన్ ఇంచార్జ్ డా షేక్ అబ్దుల్ ఖుద్దుస్ మరియు స్థానిక బీజేపీ నాయకులతో కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ మండలం పూర్తిగా గ్రామీణ ప్రాంతామని తెలిపారు. మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పూర్తి స్థాయిలో సేవాలందించాలన్నారు. కోరారు. ఫ్రెండ్లీ పోలిసింగ్ ను పాటిస్తూ ప్రజలకు పోలీస్ వ్యవస్థ పై నమ్మకం పెరిగేలా పనిచేయాలన్నారు. త్వరలో జరగనున్న పోలేరమ్మ అమ్మవారి తిరుణాళ్లమ త్సవం విజయవంతం గా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ హరికృష్ణ ను బీజేపీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ ఆంధ్ర కోస్టల్ జోన్ ఇంచార్జ్ డా షేక్ అబ్దుల్ ఖుద్దుస్,బీజేపీ నాయకులు గంటా శ్రీనివాసరావు, బీజేపీ మహిళా నాయకురాలు మండవ ఆదిలక్ష్మి, బీజేపీ మైనారిటీ మోర్చా నాయకురాలు పర్చూరి జరీనా, బీజేపీ మహిళా నాయకురాలు, కొండపాటూరు పోలేరమ్మ అమ్మవారి ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు గంటా నాగ జ్యోతి,పలువురు పాల్గొన్నారు.

# యాలి వాహనంపై నరసింహుడు



**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్):** మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్ర మ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన గురువారం స్వామివారు యాలివాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత అర్చక స్వాములు స్వామివారి ఉత్సవ మూర్తులను వాహనంపై అధిష్టింప చేసి రంగు రంగు పూలమాలు, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. ఆ విద్యుత్ కాంతుల మధ్య పెండ్లి కుమారుడైన నరసింహుడు దేదీప్యమనంగా వెలుగొందుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవస్థానం ప్రధాన అర్చకులు మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు, అర్చక బృందం పూజలు నిర్వహించారు. ఉత్సవ విశిష్టతను శ్రీనివాస దీక్షితులు వివరించారు. వ్యాళీ వాహనమునే యాలి వాహనం అంటారన్నారు. క్రూరమైన ఏనుగు మావట్టిని హింసించడానికి సిద్ధపడితే దాన్ని హింసించడానికి పులి సిద్ధపడిందన్నారు. హింసించే స్వభావం గల క్రూరులను శిక్షించి, సాధువులను రక్షించగలనని తెలియజేయడానికే యాలి వాహనోత్సవం జరుగుతుందన్నారు. యాలివాహన రూఢూడైన స్వామిని దర్శిస్తే దుర్మార్గుల వలన భయం నశిస్తుందన్నారు. గ్రామోత్సవం తోలుత దేవస్థానం నాలుగు మాడవీధులలో నిర్వహించి, అనంతరం మెయిన్ బజార్ మీదుగా మిద్దె సెంటర్ కు సాగింది. విచిత్ర వేషధారణలు, బాణాసంచా పేలుళ్లు, మేళతాళాలు, కనక తప్పట్లు మధ్య ఉత్సవం నిర్వహించారు. ఆయా సెంటర్లలో భక్తులు పెద్ద సంఖ్యల హాజరై స్వామివార్లను దర్శించుకుని, టెంకాయలు కొట్టి, కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఉత్సవానికి మంగళగిరికి చెందిన స్వర్గీయ మురికిపూడి మాధవరావు ధర్మపత్ని పుష్పవేణి కైంకర్యపరులుగా వ్యవహరించారు. దేవస్థాన సహాయ కమిషనర్ అండ్ కార్యనిర్వాహణాధికారి కోగంటి సునీల్ కుమార్, ధర్మకర్తల మండలి పర్యవేక్షించారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక
చందాదారులుగా చేరాలని
అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## తెనాలిలో....రైతులకు ఆటవిడుపుగా త్వరలో ప్రారంభం కానున్న జాతీయ స్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు



**○ వేమూరు ఎమ్మెల్యే నక్కాఆనందబాబు**

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** వ్యవసాయ పనులు ముగియనున్న క్రమంలో రైతులకు ఆటవిడుపుగా, ఆహ్లాదాన్ని పంచే విధంగా, వ్యవసాయ విజ్ఞాన ప్రదర్శనలతో, గ్రామీణ సంప్రదాయానికి అద్దం పట్టే తీరుగా,ఎడ్లబల ప్రదర్శన, పాలప్రదర్శన పోటీలు ఆనవాయితీగా ప్రారంభం చేసుకునేందుకు సిద్ధమవుతున్న వేళ వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఎడ్లబలప్రదర్శన ఏర్పాట్లకు గురువారం కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో మార్చి నెల 29తేదీ, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం నుండి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ జన్మదినమైన ఏప్రియల్ 4 వరకు నిర్వహించనున్న ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన, ఆవుల పాలప్రదర్శనా పోటీల ఏర్పాట్లకు గురువారం వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పార్టీ శ్రేణుల సమక్షంలో, వేదపండితుల వేదమంత్రాల నడుమ, మార్కెట్ యార్డులో కొబ్బరి కాయ కొట్టి పనులు లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతు తెనాలి, వేమూరు నియోజక వర్గాల ఆధ్వర్యంలో, గత సంవత్సరం మాదిరిగానె, ఈసంవత్సరం కూడా, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ మైన, మార్చి 29నుండి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ జన్మదినోత్సవమైన ఏప్రియల్ 4వ, తేదీవరకు రైతులకు ఆటవిడుపుగా, ఆహ్లాదం పంచే తీరుగా, ఒంగోలు జాతి ఎడ్లబల ప్రదర్శన, ఆవుల పాలప్రదర్శన పోటీలు ఏర్పాటు చేసుకోవడం , రైతులకు ఆనంద దాయక అంశమన్నారు. వందలాది మంది పార్టీ శ్రేణులు నెలరోజులు ఎంతో శ్రమ కోర్చి పోటీలకు తోడ్పడే విధానం, పార్టీ నేర్పిన క్రమశిక్షణకు నిదర్శన మన్నారు. రెండు నియోజవర్గాల్లోని రైతాంగం పార్టీలకు అతీతంగా కార్యక్రమాలలో పాల్గొని, గ్రామీణ సంప్రదాయాన్ని చాటాలన్నారు.

ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు ఈదర వెంకట పూర్ణ చంద్, పాలడుగు సురేంద్ర, సుంకర హరికృష్ణ, రావి చిన్ని, కోగంటి రోహిత్, వీరవల్లి మురళీ, పట్టణ పార్టీ అధ్యక్షులు మహ్మద్ కుధ్ధూస్, జొన్నాదుల మహేష్, బోయపాటి అరుణ, దీవి అనిత, కొండా రమాదేవి,రమ్య, అమిరినేని రాజా, ముళ్ళపూడి వెంకట్, తదితర అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, వేమూరు నియోజక వర్గపార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## లిక్కర్ స్కాం దోషులను శిక్షించాలి




**○ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్**

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):**లిక్కర్ స్కాం కేసులో ఉన్న నిందితులకు కఠిన శిక్షలు విధించాల్సిందేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా బీజేపీ కార్యాలయంలో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వక్తల ప్రశిక్షణా మహా అభియాన్ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్ జిల్లాల నుంచి సుమారు 150 మంది వక్తలకు శిక్షణా తరగతులను ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పండిట్ దీనదయాళ్ ప్రశిక్షణా కార్యక్రమాలు చేపట్టామని, సిద్ధాంతపరమైన రాజకీయాలను ప్రజలకు చేరవేయాలనే లక్ష్యంతో కార్యకర్తలకు మూడు రోజులపాటు శిక్షణ అందిస్తున్నామని వివరించారు.అధికారమే పరమావధి కాకుండా సేవే లక్ష్యంగా రాజకీయాలు సాగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల వద్దకు సమర్థవంతంగా తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్రంలో దీర్ఘకాలిక సమస్యలపై దృష్టి సారిస్తూ, కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేయాలని చెప్పారు. జనతా వారధి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. “మన ఊరు – మన జెండా” కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగురవేసే లక్ష్యంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

వైసీపీ పాలనలో అనేక దుష్ప్రవర్తనలు జరిగాయని ఆరోపిస్తూ, హిందూ దేవాలయ వ్యవస్థలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరిగాయని అన్నారు. సుమారు 200 దేవాలయాల వ్యవహారంలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తిరుమలలో అన్యమతస్థులకు భూముల కేటాయింపులు జరిగాయని, తిరుమల లడ్డూ కల్తీ అంశంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు.లిక్కర్ స్కాం వ్యవహారంలో ఉన్న పెద్ద తలకాయలపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని, దోషులను అరెస్ట్ చేసి చట్టపరంగా శిక్షించాల్సిందేనని మాధవ్ స్పష్టం చేశారు.

ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిట్ర శివన్నారాయణ, సీనియర్ నాయకుడు జూపూడి రంగరాజు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో ముచ్చటించిన చీఫ్ విప్ జీవీ



**వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్ ):** శాసనసభ సమావేశాల సందర్శనలో భాగంగా అసెంబ్లీకి విచ్చేసిన వినుకొండ నియోజకవర్గం, ఈపూరు మండలం, బొగ్గశీర గ్రాశీమ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులను ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సాదరంగా ఆహ్వానించారు. అసెంబ్లీ ఆవరణలో విద్యార్థులతో కలిసి ఆయన కొంత సమయం గడిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన ముఖాముఖి నిర్వహించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, క్రమశిక్షణతో చదివి సమాజంలో మంచి స్థితికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల సమస్యలపై చర్చలు ఎలా జరుగుతాయనే విషయాలను విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు.

# తొలి కంటైనర్ తృప్తి క్యాంటిన్ ప్రారంభించిన ఎమ్మెల్సీ ఆలపాటి



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనా విధానానికి అనుగుణంగా మెప్మా పొదుపు సంఘం మహిళ, నాగలక్ష్మి, తృప్తి క్యాంటిన్ ఏర్పాటు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక తోడ్పాటు ఓ సరికొత్త విధానమని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తృప్తి క్యాంటిన్ ప్రారంభ సదర్భంగా అన్నారు. జాగృతి మహిళా పొదుపు సంఘం సభ్యురాలు, నాగలక్ష్మి పది శాతం భాగస్వామ్యంతొ 90శాతం, బ్యాంక్ఆఫ్ ఇండియా సంస్థ రుణపరపతి కల్పించగా, ఓల్డ్ రత్నా టాకీస్ సెంటర్ లొ ఏర్పాటు చేసిన, కంటైనర్ తరహా,తృప్తి క్యాంటిన్ టిఫిన్ సెంటర్ ను, గురువారం ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈసంద్భంగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతు మెప్మా ద్వారా పొదుపు సంఘం మహిళ నాగలక్ష్మి టిఫిన్ సెంటర్ ఏర్పాటుకు, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆర్థికంగా రుణపరపతి అందించి, ప్రోత్సహించడం, మహిళా గౌరవంగా జీవిస్తు, పదిమందికి ఉపాది కల్పించే అంశమని అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పొదుపు సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మెప్మా పిడి విజయలక్ష్మి మాట్లాడుతు జిల్లాలో మెప్మా ద్వారా తెనాలిలో తొలిగా,తృప్తి క్యాంటిన్ ప్రారంభించు కున్నామని అన్నారు. ఇండియన్ ఓవర్ సీస్ బ్యాంక్ ద్వారా నాగలక్ష్మికి 11లక్షలు రుణం మంజురైనట్లు తెలిపారు. తృప్తి క్యాంటిన్ల ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. పది శాతం పెట్టుబడి నాగలక్ష్మి ఏర్పాటు చేసుకోగా, 90శాతం బ్యాంక్ రుణం, మెప్మా ద్వారా లభించినట్లు తెలిపారు. క్యాంటిన్ ఏర్పాటు చేసిన నాగలక్ష్మి మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కూటమి పాలకులకు , మెప్మా అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## అనూరియా బాధితులకు మంత్రి కందుల దుర్గేష్ మనో ధైర్యం

- ○ రాజమహేంద్రవరం కిమ్స్ ఆస్పత్రిలో బాధితులను పరామర్శించిన మంత్రి కందుల దుర్గేష్
- ○ బాధితుల భుజం తట్టి, కరచాలనం చేసి అండగా ఉంటామని హామీ... సంతోషం వ్యక్తం చేసిన బాధితులు
- ○ నిందితులపై కఠిన చర్యలు తప్పవు - బాధితులకు రూ. 10 లక్షల పరిహారం మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక నిపుణుల పర్యవేక్షణలో చికిత్స
- ○ రాజమహేంద్రవరంలోనే అధునాతన టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తామని వెల్లడి



**రాజమహేంద్రవరం(జర్నలిస్ట్ ఫైల్)**:రాజమహేంద్రవరం కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కల్తీ పాల ఘటన (అనూరియా) బాధితులను రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ గురువారం స్వయంగా పరామర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న మంత్రి దుర్గేష్.. వెంటిలేటర్లపై ఉన్న వారికి ధైర్యం చెప్పారు. కన్నీరుమున్నీరవుతున్న బాధిత కుటుంబాలను ఓదార్చి, బాధితుల భుజం తట్టి, కరచాలనం చేసి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మీడియాతో మాట్లాడుతూ కీలక అంశాలను వెల్లడించారు.

**బాధితులకు భరోసా - మెరుగైన వైద్యం:** ఈ ఘటన అత్యంత హృదయవిదారకం. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులతో సహ మొత్తం 15 మంది ఈ ప్రభావానికి లోనయ్యారు. ప్రస్తుతం 8 మంది బాధితులు చికిత్స పొందుతుండగా, అందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ కోలుకునే సూచనలు కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ సాక్షిగా బాధితులకు రూ. 10 లక్షల పరిహారం ప్రకటించారు. వైద్యానికి అయ్యే ప్రతి పైసా ప్రభుత్వమే భరిస్తుంది అని తెలిపినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు.

**ప్రత్యేక వైద్య బృందం - (ఫోమి ఫీజోల్) డ్రగ్:** డాక్టర్ సుధాకర్ నేతృత్వంలో కిమ్స్ ఆస్పత్రిలో బాధితులకు మెరుగైన వైద్యం అందుతోంది. ఈ విభాగంలో నిపుణుడైన డాక్టర్ రవిరాజా పర్యవేక్షణలో బాధితులకు చికిత్స అందిస్తున్నాం. ఇటువంటి సమస్యలకు సమర్థవంతంగా పనిచేసే (ఫోమి ఫీజోల్) అనే డ్రగ్ వాడకం ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నాం. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఎంతో చొరవ చూపి ఈ మెడిసిన్ అందుబాటులోకి తెప్పించారని మంత్రి దుర్గేష్ కొనియాడారు.

**కల్తీ రాయుళ్లకు మంత్రి కందుల దుర్గేష్ హెచ్చరిక:** కల్తీకి కారణమైన నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఎవరినీ వదిలే ప్రసక్తి లేదు. ఇప్పటికే నమూనాలు సేకరించాం, నివేదికలు రాగానే బాధ్యులపై ఉక్కుపాదం మోపుతాం. వ్యాపారస్తులు ప్రజల ఆరోగ్యంతో ఆటలాడకూడదు, నిర్దేశిత ప్రమాణాలను పాటించాల్సిందే. నిబంధనలు అతిక్రమిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని మంత్రి దుర్గేష్ హెచ్చరించారు.

**భవిష్యత్ ప్రణాళిక:** విశాఖలో చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందడం బాధాకరం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తోంది. పరీక్షల నిమిత్తం వేరే రాష్ట్రాలకు వెళ్లకుండా, రాజమహేంద్రవరంలోనే అత్యాధునిక టెస్టింగ్ సెంటర్ నెలకొల్పాలన్న విజ్ఞప్తిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్తానని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వ్యాఖ్యానించారు. ప్రజలు కూడా ఆహారం, పాలు, నీరు విషయంలో అప్రమత్తంగా ఉండాలని, సురక్షితమైన ఆహారాన్ని తీసుకోవాలని మంత్రి దుర్గేష్ సూచించారు. జిల్లా యంత్రాంగం నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తోందని ఆయన స్పష్టం చేశారు.

## బీజేపీ నేతల జోలికి వస్తే ఖబడ్దార్



**○ వల్లూరు జయప్రకాష్ హెచ్చరిక**

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు పై జరిగిన ఘటనకు సంబంధించి బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన వెనుక వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాత్ర ఉందని ఆయన ఆరోపించారు.

శాసనమండలిలో హైందవ సంస్కృతి పరిరక్షణ అంశంపై సోము వీర్రాజు గళం విప్పినప్పటి నుంచే వైసీపీ నేతలు ఆయన్ను లక్ష్యంగా చేసుకున్నారని జయప్రకాష్ నారాయణ పేర్కొన్నారు. ముఖ్యంగా వైసీపీ ఎమ్మెల్సీలు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి, పోడియం వద్దకు వెళ్లి సోము వీర్రాజును అడ్డుకోవడానికి ప్రయత్నించారని ఆయన అన్నారు. వైసీపీ ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ సహా ఆ పార్టీ సభ్యుల ప్రవర్తన ప్రజాస్వామ్య పరిపాటికి విరుద్ధమని విమర్శించారు.

ప్రజా సమస్యలను ప్రస్తావించడం వైసీపీకి నచ్చకపోవడంతోనే ఈ దాడి జరిగిందని జయప్రకాష్ ఆరోపించారు. ఈ ఘటన వైసీపీ నాయకుల అసహనాన్ని, రాక్షస మనస్తత్వాన్ని బయటపెడుతుందని వ్యాఖ్యానించారు.బీజేపీ నేతల జోలికి వస్తే ఖబడ్దార్ అని హెచ్చరిస్తూ, అవసరమైతే ప్రతిదాడి ఎలా ఉంటుందో చూపించేందుకు బీజేపీకి కేవలం నిమిషాల వ్యవధి సరిపోతుందని అన్నారు. అయితే బీజేపీ ప్రజాస్వామ్య పద్ధతులను అనుసరిస్తుందని, ప్రజాస్వామ్య మార్గాల్లోనే పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## ప్రాణాలను హరిస్తున్న పారాక్వాట్ (గడ్డిమందు)ను నిషేధించాలి - ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**○ సైలెంట్ కిల్లర్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలి**

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):**రాష్ట్రంలో ఆత్మహత్యలకు కారణమవుతున్న ప్రాణాంతక గడ్డి మందు (పారాక్వాట్) ను తక్షణమే నిషేధించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రభుత్వాన్ని కోరారు.గురువారం అమరావతి లో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల జీరో అవర్ సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి కీలక అంశాన్ని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ “పారాక్వాట్ ఒక గడ్డి మందు అయినప్పటికీ, ఇది ‘సైలెంట్ కిల్లర్’గా మారింది. క్షణికావేశంలో తీసుకునే ఆత్మహత్య నిర్ణయాల్లో ఈ గడ్డి మందు ప్రధాన సాధనంగా మారుతోంది. కేవలం 5 ఎంఎల్ తీసుకున్నా శరీరంలోని కీలక అవయవాలు పూర్తిగా దెబ్బతిని ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోంది” అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

పారాక్వాట్ సులభంగా తక్కువ ధరకే అందుబాటులో ఉండటం, దీనికి సరైన విరుగుడు (యాంటీడోట్) లేకపోవడం వలన ఇది అత్యంత ప్రమాదకరంగా మారిందని గళ్ళా మాధవి ఆందోళన వ్యక్తం చేశారు. ఒక క్షణిక నిర్ణయం కారణంగా ఒక కుటుంబం జీవితాంతం భరించలేని దుఃఖాన్ని ఎదుర్కొంటుందని, ఇలాంటి ప్రాణాంతక పదార్థాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఇప్పటికే కేరళ, పంజాబ్ రాష్ట్రాలు పారాక్వాట్‌ను పూర్తిగా నిషేధించాయని గుర్తుచేసిన ఎమ్మెల్యే, మన రాష్ట్రంలో కూడా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఈ గడ్డి మందు పై తక్షణ నిషేధం విధించాలని కోరారు. ప్రజల ప్రాణరక్షణే ప్రభుత్వ ధ్యేయంగా ఉండాలని, ఆత్మహత్యలను అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాలతో పాటు ప్రాణాంతక రసాయనాల నియంత్రణ పై స్పష్టమైన విధానాలు అవసరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

## కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యత వహించాలి

- ○ ప్రభుత్వానికి సహకారాన్ని అందించాలి
- ○ వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు
- ○ ప్రభుత్వాసుపత్రుల్లో రూ. 1.15 కోట్లతో అల్ట్రా సౌండ్ స్కానర్లు ఏర్పాటు
- ○ డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, గ్లాండ్ ఫార్మా ప్రతినిధుల్ని అభినందించిన మంత్రి



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : సామాజిక బాధ్యతగా ప్రభుత్వానికి తమ వంతు సహకారాన్ని అందించేందుకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ (సియస్ఆర్) లో భాగంగా డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, గ్లాండ్ ఫార్మాసుటికల్స్ ప్రతినిధులు వెలగపూడిలోని ఏపీ సచివాలయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ను గురువారం నాడు గౌరవపూర్వకంగా కలిశారు. దాదాపు రూ. 1.15 కోట్లు విలువైన 5 అల్ట్రా సౌండ్ స్కానర్లను ఏర్పాటు చేసినట్లు వారు మంత్రి కి తెలిపారు. ఈ రెండు సంస్థలు ఏపీఎంఎస్ ఐడిసి నిర్ణయించిన రేటు ప్రకారం వీటిని కొనుగోలు చేసి ఏర్పాటు చేశాయి. ఈ రెండు సంస్థల ప్రతినిధుల్ని మంత్రి సత్యకుమార్ శాలువతో సత్కరించారు. మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక సదుపాయాల్ని, అధునాతన యంత్రాల్ని కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున సమకూర్చుతోందని, కార్పొరేట్ సంస్థలు కూడా ముందుకొచ్చి సహాయాన్ని అందించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రులతో పాటు తన స్వంత నియోజకవర్గమైన ధర్మవరంలోని ప్రభుత్వాసుపత్రుల్లో కూడా సియస్ఆర్ కింద సహాయాన్ని అందించేందుకు ముందుకు రావాలని మంత్రి కోరగా అందుకు వారు అంగీకరించారు. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ డైరెక్టర్ ఎస్. శ్రీనివాస్, గ్లాండ్ ఫార్మా జనరల్ మేనేజర్ గణేష్ కుమార్ మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

**శ్రీకాకుళం జిల్లాలోని ప్రభుత్వాసుపత్రులకు 5 అల్ట్రా సౌండ్ స్కానర్లు :** శ్రీకాకుళం జిల్లాలోని కొత్తూరు, పలాస, ఇచ్ఛాపురం సామాజిక ఆరోగ్య కేంద్రాలకు(సిహెచ్‌సిలు ఒక్కొక్కటి చొప్పున, నరసన్నపేట ఏరియా ఆసుపత్రికి 2 అల్ట్రా సౌండ్ స్కానర్లు చొప్పున మొత్తం 5 స్కానర్లు ఏర్పాటు చేశారు. యాంటీ నేటల్ (స్కీనింగ్, పెద్దలు, పిల్లల్లో వైద్య చికిత్సలకు సంబంధించి డయగ్నోసిస్ చేసేందుకు, గ్రామీణ ప్రాంతాల రోగులకు అత్యవసర ఆరోగ్య సంరక్షణ కల్పించేందుకు ఈ స్కానర్లు ఎంతగానో ఉపకరిస్తాయి. అత్యాధునిక ఈ స్కానర్ల ద్వారా ముందుగానే పరీక్షించి మాతృ శిశు మరణాల్ని తగ్గించేందుకు కూడా చర్యలు తీసుకునేందుకు వీలుపడుతుంది.

# కన్నుల పండుగగా శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామి పట్టాభిషేకం

- ○ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం మఠాధిపతిగా శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామి పట్టాభిషేకం
- ○ వంశ వారసత్వంగా 8వ తరం 12వ మఠాధిపతి శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి
- ○ అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్ ):** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం ఎనిమిదవ తరం 12వ మఠాధిపతులుగా శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి వారు పట్టాభిషేక మ త్సవం మఠం ఆలయ ప్రాంగణంలో అత్యంత వైభవోపేతంగా కన్నుల పండుగగా ఘనంగా జరిగింది ప్రాతఃకాలం నుండి వేదసూక్త పారాయణ గణపతి పూజ పుణ్యాహవాచన ఆవాహనాది దేవతా మములు సర్వశాంత్యర్థం రుద్ర మం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారి బీజాక్షర సహిత చూర్ణికా మం జయాది మం మహా పూర్ణాహుతి సాగర నదీ జలాల ఆవాహిత జలములను సమంత్రకముగా ప్రధాన కలశం లోనికి సమ్మేళన చేయుట అవబృథస్నానం నిర్వహించారు అనంతరం శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాములవారు పట్టాభిషేక మ త్సవమునకు వేదమంత్ర ఉచ్ఛరణ మధ్య పండితులు సహస్ర మంత్రోచ్ఛారణ మధ్య స్వామివారి స్వగృహము నుండి పట్టాభిషేక మ త్సవ వేదిక వద్దకు సమీప బంధువులతో తమ్ముడు దత్తాత్రేయ స్వామి వీరంభట్లయ్య స్వామి తో కలిసి వేదిక వద్దకు చేరుకున్నారు అనంతరం స్వామివారికి స్వర్ణ కిరీటాన్ని ఛత్ర, చామర ఆందోళిక అంగుళ్యాభరణ, మకరకుండల శిఖాముద్రిక సింహతలాట, సింహాసనాది పేనదండ రుద్రాక్ష మాల పాదుకా పూజ సుముహూర్తమునకు ధారణ,అధిష్టాన మూర్తిదర్శనం వేద స్వస్తి పండిత సత్కారం చేశారు అనంతరం స్వామి వారు సింహాసనం మీద ఆశీనులై భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు అనంతరం స్వామివారికి ఏర్పాటుచేసిన తులాభారంలో స్వామివారి ఆశీనులై తులాభార కార్యక్రమాన్ని నిర్వహించారు అక్కడి నుండి సాయంకాలం నూతనంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో ఆత్మీయులు శ్రేయోభిలాషులు శిష్యులు బంధువులకు స్వామివారి ఆత్మీయ బోధనలు చేశారు

**పాల్గొన్న రాజకీయ ప్రముఖులు**

8వ తరం 12వ పిఠాధిపతులుగా శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారి పట్టాభిషేక మ త్సవానికి జిల్లా అనుముల నుండి రాజకీయ ప్రముఖులు విచ్చేసి స్వామివారికి శు భాకాంక్షలు తెలియజేశారు వీరిలో మాజీ మంత్రివర్యులు డాక్టర్ డి.ఎల్ రవీంద్రారెడ్డి మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి మాజీ 20 సూత్రాల చైర్మన్ తులసి రెడ్డి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు భూపేష్‌కుమార్‌రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు

**వివిధ మఠాల మఠాధిపతులు**

జగన్మాత శ్రీ ఈశ్వరి దేవి మఠం మఠాధిపతులు శ్రీ శ్రీ వీర శివకుమార్ స్వాముల వారు శివక్షేత్ర మఠాధిపతులు శ్రీ శివ స్వాముల వారు, బ్రహ్మ పదం మఠాధిపతులు శ్రీ కృష్ణమాచార్యులు బనగానపల్లె మఠం మఠాధిపతులు, నేలమటం మఠాధిపతులు వివిధ క్షేత్రాల మఠాధిపతులు పండితులు పాల్గొన్నారు .

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467